ప్రజాశక్తి

శనివారం 10 జూన్ 2023   8 పేజీలు

ఎన్‌టిఆర్   కృష్ణా

కౌలు రైతుల సమస్యలపై పోరుబాట

• నేడు కృష్ణాజిల్లాకు రెండు రాష్ట్రజాతాలు రాక • తోట్లవల్లూరులో బహిరంగ సభ

ప్రజాశక్తి-కృష్ణాప్రతినిధి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలతో కౌలు రైతులు ఏటేటా అప్పుల ఊబిలో కూరుకుపోతున్నారు. రాష్ట్రంలో నూటికి 70 శాతం మంది కౌలు రైతులే వ్యవసాయాన్ని సాగుచేస్తున్నారు. 32 లక్షల కుటుంబాలు కౌలు వ్యవసాయం చేస్తున్నాయి. మొత్తంగా చూస్తే కౌలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న వారికి సంఖ్య కోటిపైనే ఉంది. సరళీకృత ఆర్థిక విధానాలతో వ్యవసాయంలో నష్టాలు వస్తుండటంతో భూ యజమానులు వ్యవసాయాన్ని వదిలి ఇతర వృత్తులు, ప్రాంతాలకు వెళ్లి ప్రత్యామ్నాయంగా వ్యాపారాలు చేసుకుంటున్నారు. కూలీ, నాలీ చేసుకునే బలహీనవర్గాలు, దళితులు, ఇతర పేదలు కౌలు వ్యవసాయంలోకి మారారు. ఇతరుల పొలాల్లో కూలీ పనులకు వెళ్లేకంటే తాము కౌలు తీసుకున్న పొలంలోని పని చేసుకోవటం ద్వారా తమ రెక్కల కష్టాన్ని నమ్ముకుని కౌలు రైతులు వ్యవసాయం చేస్తున్నారు. అయితే వ్యవసాయ ఖర్చులు పెరగటం, రుణపరపతి లేక, ప్రకృతివైపరీత్యాలు వచ్చినప్పుడు పంటల భీమా, నష్టపరిహారాలు ప్రభుత్వం నుంచి సరిగా అందకపోవటంతో కౌలు రైతుల పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడ్డట్టు అయ్యింది. గతంలో రుణార్హతకార్డులు, సాగు ధృవీకరణ పత్రాలు ఇవ్వటంతో కొద్ది మోతాదులో కౌలు రైతులకు ఉపయోగపడ్డాయి. వైసిపి ప్రభుత్వం గతంలో ఉన్న కౌలు చట్టాలను రద్దుచేసింది. పైగా భూ యజమాని సంతకం ఉంటేనే కౌలుకార్డులు (సిసిఆర్‌సి) ఇస్తామనే నిబంధనను చేర్చింఇ. దీంతో భూ యజమానులు కౌలు కార్డులు ఇవ్వటానికి, సంతకం పెట్టడానికి ముందుకు రావటంలేదు. ఫలితంగా కౌలు రైతులు సిసిఆర్‌సి కార్డులు పొందలేకపోతున్నారు. కార్డు లేకపోతే పంటల రుణాలు, పంటల బీమా, పరిహారాలు, రైతు భరోసా వంటివి ఏమీ వచ్చే పరిస్థితి లేదు. ఈ పరిస్థితుల్లో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతుసంఘం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కౌలు రైతుల రక్షణ కోసం యాత్రలు చేపట్టింది.

కృష్ణా డెల్టాలో కాలువలకు సాగు నీరు విడుదల చేయడం, త్వరలోనే నైరుతీ రుతుపవనాలు రాష్ట్రంలోకి ప్రవేశిస్తాయనే వాతావరణ శాస్త్ర వేత్తల సూచనలతో జిల్లా రైతాంగం సాగుకు సమాయత్తం అవుతోంది. జిల్లాలో అత్యధిక విస్తీర్ణంలోని భూములను సాగు చేస్తున్న కౌలు రైతులు 2023-24 సీజన్‌కు సంబంధించి భూ యజమానులతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నారు. ఈ నేపథ్యంలోనే గత కొన్నేళ్ళుగా వారు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ సమస్యలపై కౌలు రైతులకు అవగాహన కల్పించేందుకు, వాటి పరిష్కారానికి ఏపి కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన రాష్ట్ర జాతాలు రెండు శనివారం సాయంత్రం జిల్లాలోకి ప్రవేశించడం ప్రాధాన్యత సంతరించుకుంది.

పాదయాత్రలు జయప్రదం చేయాలి.

కౌలు రైతుల సమస్యల పరిష్కారానికి ఏపీ కౌలు రైతు సంఘం ఆధ్వర్యంలో ప్రారంభమైన రెండు రాష్ట్ర జాతాలు శనివారం కృష్ణాజిల్లాలోకి ప్రవేశిస్తాయని ఆ సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.శివనాగేంద్రం, పి.రంగారావు తెలిపారు. తోట్లవల్లూరు నుంచి మంగళగిరి సిసిఎల్‌ఏ కార్యాలయం వరకు జరిగే పాదయాత్రలను జయప్రదం చేయాలని కోరారు. ఐదో తేదీన అనకాపల్లిలో ప్రారంభమైన జాతా హనుమాన్ జంక్షన్‌మీదుగా, ఏడున నెల్లూరులో ప్రారంభమైన జాతాల గుంటూరు జిల్లా మీదుగా తోట్లవల్లూరు చేరకుంటాయని తెలిపారు. శనివారం సాయంత్రం తోట్లవల్లూరులో పాదయాత్ర ప్రారంభించి వల్లూరుపాలెం చేరుకుంటాయని తెలిపారు. 11న వల్లూరుపాలెంలో పాదయాత్రలు ప్రారంభమై రొయ్యూరు, మద్దూరు, కాసరనేనివానిపాలెం, చోడవరం, పెదపులిపాక, యనమలకుదురు వరకు సాగుతుందన్నారు. 12న ఉదయం యనమలకుదురు నుంచి పాదయాత్ర ప్రారంభమవుతుందని. విజయవాడ ప్రకాశం బ్యారేజీ మీదుగా ఉండవల్లి, తాడేపల్లి మీదుగా మంగళగిరి సిసిఎల్‌ఏ అధికారులతో నాయకులు రాయబారం సాగిస్తారని చెప్పారు. యాత్రల్లో రాష్ట్ర జిల్లా నాయకత్వాలతో పాటు రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వై.రాధాకృష్ణ, ఎం.హరిబాబు పాల్గొంటున్నట్లు తెలిపారు.

శ్మశానవాటికలను అభివృద్ధి చేయాలని ఆందోళన చేస్తున్న సిపిఎం నాయకులు

శ్మశానవాటికలను పూర్తిగా అభివృద్ధి చేయాలి : సిపిఎం

ప్రజాశక్తి-సింగ్‌నగర్: అజిత్‌సింగ్‌నగర్ వాంబేకాలనీ రోడ్డులోని హిందూ, ముస్లిం, క్రైస్తవ శ్మశానవాటికలను అభివృద్ధి చేయాలని సిపిఎం ఆందోళన చేపట్టిన నేపథ్యంలో హిందూ శ్మశానవాటికలో నిర్మాణ పనులు ప్రారంభించారు. పనులు మధ్యలో ఆపకుండా పూర్తి చేయాలని కోరుతూ శుక్రవారం శ్మశానవాటికల సిపిఎం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యే గొప్పలు చెప్పడం తప్ప అభివృద్ధి శూన్యమన్నారు. యాగాలు, యజ్ఞాలు, ప్రవచనకారులతో సభలు జరిపి మెప్పు పొందాలనే ప్రయత్నాలు తప్ప సమస్యలను పట్టించుకోవడంలేదన్నారు. పన్నులు, భారాలు పెంచడం తప్ప అభివద్ధి పనులు చేపట్టడంపై ప్రజాప్రతినిధులు దృష్టి సారించడంలేదని విమర్శించారు. హిందూ శ్మశాన వాటికలో షెడ్డు పూర్తిగా దెబ్బతిని, రేకులంతా ఊడిపోయి మూడు సంవత్సరాలు అవుతున్నా పట్టించుకోలేదన్నారు. గత సంవత్సరం అక్టోబర్ 4వ తేదీన సూర్యలంక బీచ్‌లో చనిపోయిన బాలుడి మతదేహం ఖననం చేయడానికి వర్షంలో ఇబ్బందులు పడాల్సి వచ్చిందన్నారు. కొత్త షెడ్డు నిర్మాణం చేస్తామని చెప్పి పాత దాన్ని పూర్తిగా కూల్చేశారని తెలిపారు. తొమ్మిది నెలలు గడిచినా గోతులు తీసి నాలుగు ఊసలు నిలబెట్టి వదిలేశారన్నారు. స్నానాల గదులు శిథిలవస్థకు చేరుకున్నాయని తెలిపారు. సరిపడా నీళ్లు లేక స్నానాలకు ఇబ్బందులు పడుతున్నారన్నారు. లక్ష మంది ప్రజలు నివసిస్తున్న సింగ్‌నగర్, పాయకాపురంలో ఉన్న మూడు శ్మశానవాటికలను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సెంట్రల్ సిటీ కార్యదర్శి భూపతి రమణారావు, కె.దుర్గారావు, టి.ప్రవీణ్, సిహెచ్.శ్రీనివాస్, ఎస్‌కె పీరూసాహెబ్, (మిగతా 6లో)

సమావేశంలో మాట్లాడుతున్న జడ్‌పిటిసి సభ్యుడు సువర్ణరాజు

ఏలూరు ఆయకట్టుకు నీరు విడుదల చేయాలి

వ్యవసాయ సలహా మండలి సమావేశం ఏకగ్రీవ తీర్మానం

ప్రజాశక్తి-విజయవాడ రూరల్

రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా ఖరీఫ్ వ్యవసాయ పనులు ప్రారంభించేందుకు జలవనరులశాఖ నెల రోజుల ముందుగానే సాగునీటి విడుదల చేసింనీ, అదేరీతిలో ఏలూరు కాల్వకు కూడా నీటిని విడుదల చేయాలని విజయవాడ రూరల్ మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం తీర్మానించింది. దీనివల్ల ఏలూరు కాల్వ ఆయకట్టు కింద ఉన్న ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ రూరల్‌లోని రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాలతోపాటు కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఏడాదిలో మూడు పంటలు పండంచుకునే అవకాశం ఉందని సమావేశం అభిప్రాయపడింది. ఈ నేపథ్యంలో ఏలూరు కాల్వకు త్వరగా సాగునీటిని విడుదల చేసేందుకు చర్యలు చేపట్టాలంటూ చేసిన తీర్మానాన్ని జలవనరులశాఖకు పంపంపించాలని సమావేశం నిర్ణయించింది. విజయవాడ రూరల్ మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి అధ్యక్షతన నున్నలోని డాక్టర్ వైఎస్‌ఆర్ రైతు భరోసా కేంద్రంలో సలహా మండలి సమావేశం శుక్రవారం జరిగింది. ఖరీఫ్ (మిగతా 6లో)

బస్ షెల్టర్ ప్రారంభోత్సవ ఆహ్వానం

గంపలగూడెం మండలం, కొత్తపల్లి గ్రామంలో 10-6-2023 తేదీన మాజీ ఎంపి, సిపిఎం రాష్ట్ర మాజీ కార్యదర్శి శ్రీ పి.మధు గారిచే కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య స్మారక బస్‌షెల్టర్ ప్రారంభోత్సవ కార్యక్రమం జరుగును. ప్రజలందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని బహిరంగసభను జయప్రదం చేయవలసినదిగా కోరుతున్నాము.

భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు)

CPM గంపలగూడెం మండల కమిటీ **CPM**

విద్యుత్ ఛార్జీల పేరుతో దోపిడీ : సిపిఎం

ప్రజాశక్తి-సింగ్‌నగర్: అజిత్ సింగ్‌నగర్ పరిధిలోని రాజీవ్‌నగర్ ప్రాంతంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సిహెచ్.బాబూరావు శుక్రవారం పర్యటించారు. ఇంటింటికి తిరిగి విద్యుత్ బిల్లులు పరిశీలించారు. ఈ సందర్భంగా బాబూరావు మాటా ్లడుతూ విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, 200 యూనిట్ల వరకు ఉచితంగా ఇస్తామని చెప్పి వైసిపి ప్రభుత్వం మాట తప్పిందన్నారు. ఉచితంగా ఇవ్వకపోగా ప్రతినెలా కరెంటు చార్జీలు విపరీతంగా పెంచుకుంటూ పోతున్నారన్నారు. సర్దుబాటు చార్జీల పేరుతో అదనపు బిల్లు వేస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా అదనపు ఛార్జీలతో వచ్చిన విద్యుత్ బిల్లులను ప్రజలు తగులబెట్టి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నేతలు బి రమణారావు, సిహెచ్ శ్రీనివాసరావు, కే దుర్గారావు, బి రాంబాబు, శ్రీదేవి, ఝాన్సీ, అమ్ములు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఈ-స్టాంపింగ్ సేవలు ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం : స్టాక్ హెూల్డింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఈ-స్టాంపింగ్ సేవలు గంపలగూడెంలో శుక్రవారం ప్రారంభమై_య్యాయి. తోటములకు చెందిన గోగిరెడ్డి ఇందుకు ఈ సేవా కేంద్రం మంజూరు కాగా, తిరువూరు ఎమ్మెల్యే కుక్కిలిగడ్డ రక్షణ నిధి ప్రారంభించారు. ఈ ప్రాంతంలో ప్రజలకు విస్తత సేవలు అందించాలని ఇందుకు ఎమ్మెల్యే తెలిపారు. రూ:10 రూపాయల నుండి 5 లక్షల విలువైన స్టాంపుల వరకు అందుబాటులో ఉంటాయన్నారు. బ్యాంకులు, రిజిస్ట్రేషన్లు, అగ్రిమెంట్లకు ఈ స్టాంపింగ్ సేవలు అందనున్నాయి. ఇప్పటికే ఇందు స్టాంపు వెండర్ గా సేవలందిస్తున్న విషయం తెలిసిందే. అడ్వకేట్ అండ్ నోటరీ గోగిరెడ్డి కష్ణారెడ్డి, చెరుకు నరసారెడ్డి, కొత్తగుండ్ల నరసింహారావు, ఈ సందర్భంలో ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాశక్తి -తిరువూరు : ద్విచక్ర వాహనంపై వెళ్తూ గేదెను ఢీ కొట్టి ఒకరు మతి చెందిన సంఘటన తిరువూరు మండలంలోని చింతలపాడు గుర్రపువాగు వద్ద చోటు చేసుకుంది. ఎస్.ఐ సతీష్ తెలిపిన వివరాల ప్రకారం. తెలంగాణ రాష్ట్రం, మహబూ బాబాద్ జిల్లా, మహబూబాబాద్ పట్ట ణానికి చెందిన ఆలకుంట వెంకట మల్లు(40) గంపలగూడెం మండలం, చితలనర్వ గ్రామంలో పైపులైన్ పనుల నిర్మాణం కోసం కుటుంబ సభ్యులు ఉంటు న్నాడు. బావమరిది అనారో గ్యంతో తిరువూరు ఆసుపత్రిలో చికి త్స పొందుతున్నాడు. అతన్ని చూ సేందుకు గురువారం సాయంత్రం భార్య, కొడుకుతో కలిసి బైక్ పైవెంకట మల్లు ఆసుపత్రికి వచ్చారు. తిరిగి అదేరోజు రాత్రి 10 గంటల సమయంలో చింతలనర్వ వెళ్తుండగా చింతల పాడు గుర్రపువాగు వద్దకు రాగానే గేదెను ఢీ కొట్టాడు. దీనితో అతను కింద పడటంతో తలకు బలమైన గాయమై అక్కడిక్కడే వెంకట మల్లు మతి చెందాడు. భార్య, కుమారుడు క్షేమంగా ఉన్నారు. మత దేహానికి శుక్ర వారం తిరువూరు ప్రభుత్వాసుప త్రిలో పోస్టు మార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు ఎస్ఐ తెలిపారు.

నిబంధనలకు విరుద్ధంగా అక్రమ కట్టడాలు

ప్రజాశక్తి -నందిగామ : ఈ భారీ కట్టడం ఎక్కడిదో గుర్తు పట్టారా. అదే నందిగామ పట్టణంలోని చందర్లపాడు బస్టాండ్ గా పిలిచే ప్రాంతం. ఈ ప్రాంతం నందిగామ శివాలయం భూమి. ఇక్కడ నిత్యం చందర్లపాడు మండలంలోని అనేక గ్రామాల నుంచి ప్రజలు ఆటోలు, ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుంటారు. అలాగే శివుడి కళ్యాణం అనంతరం రథోత్సవం వైభవంగా ఇక్కడ వరకు వచ్చి అక్కడే ఉన్న మంటపంలో కొలువుదీరి తిరిగి శివాలయానికి బయలు దేరి వెళ్తారు. ఇన్ని ఉపయోగాలు ఉన్న ఈ స్థలాన్ని గత కొంత కాలం క్రితం కమర్షియల్ వ్యాపారం లీజు కోసం వేలం నిర్వహించారు. నెలసరి ఆదాయం కూడా బాగానే వచ్చింది. లీజుతో వేలం పాట నిర్వహించిన ఈ స్థలంలో శాశ్వతంగా నిర్మాణం చేయ కూడదు. తాత్కాలిక కట్టడాలు ఏర్పాటు చేస్తుకోవాలనే దేవాదాయ ధర్మాదాయ శాఖ నిబంధన ఉంది. కానీ

పాటదారులు ఇంత బాహాటంగా పర్మినెంట్ కట్టడాలు కొడుతున్న దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారులు కళ్ళ అప్పగించి చూస్తున్నారు. ఇలా కోట్లు విలువచేసే భూమిలో పాట దారులు పర్మినెంట్ కట్టడాలు ఏర్పాటు చేస్తే అర్థం ఏమిటి. అలాగే ఈ కట్టడాలు నిర్మాణం వెనుక ఒక అధికార పార్టీ నాయకుని హస్తంతో పాటు వాటాలు కూడా ఉందనే చర్చ నడుస్తోంది.

రాష్ట్ర యువజన సమ్మేళనాలను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-నందిగామ : అఖిలభారత యువజన సమాఖ్య రాష్ట్రస్థాయి యువజన విద్య వైజ్ఞానిక సాంస్కతిక సమ్మేళనాలు జూన్ 27 నుండి 30వ తేదీ వరకు గుంటూరు నగరంలో నిర్వహించడం జరుగుతుందని యువజన సమ్మేళనాలు జయప్రదం చేయాలని అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా అధ్యక్షులు లంకా గోవింద రాజులు కోరారు. నందిగామ రైతు పేట చంద్ర రాజేశ్వరరావు భవన్ లో నియోజక వర్గ ముఖ్యుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా గోవింద రాజులు మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రముఖులు, విద్యావేత్తలు పాల్గొని దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా నిరుద్యోగ యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం యువజన సమైక్య బలోపేతం కోసం చేపట్టాల్సిన కార్యక్రమాలపై చర్చించి భవిష్యత్ పోరాట కార్యక్రమాలు రూపొందిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐ వై ఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు మన్నే హనుమంతు రావు, జిల్లేపల్లి తుఫాన్, గోపి సీపీఐ పట్టణ కార్యదర్శి వేముల వీరయ్య పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

ప్రజాశక్తి-కంచికచర్ల : జగనన్న హౌసింగ్‌లే ఔట్లలో ఇళ్ల నిర్మాణాలను సకాలంలో పూర్తి చేయాలని కంచికచర్ల మండల ప్రత్యేక అధికారి జి ఉమాదేవి అన్నారు.. కంచికచర్ల మండల పరిషత్ కార్యాలయంలో జగనన్న కాలనీల్లో ఇళ్ళ నిర్మాణాలు , నాడు -నేడు పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. నాడు-నేడు పనుల్లో భాగంగా పాఠశాలల్లో చేపట్టిన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ పనులను ఇంజనీరింగ్ అధికారులు, ప్రత్యేకాధికారులు పర్యవేక్షించాలన్నారు.జగనన్న గహాల లక్ష్యాన్ని పూర్తి చేయాలని ప్రతి ఒక్క లబ్ధిదారులతో స్వయంగా మాట్లాడి అవగాహన కల్పించడం ద్వారా ఇంటి నిర్మాణాలు పూర్తయ్యేలా చూడాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాలశంకర్, హౌసింగ్ ఏఈ నరసింహారావు,ఏపిఎం భాస్కరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, సీసీలు, వివోఏలు పాల్గొన్నారు.

మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : వాసవి క్లబ్ కపుల్స్ ఆధ్వర్యంలో నిండు ఎండాకాలంలో నిర్వహిస్తున్న చలివేంద్రం వద్ద 101 వ రోజు శుక్రవారం మజ్జిగ మరియు వాటర్ పంపిణీ చేశారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ తాడేపల్లి సోమేశ్వరరావు కుమారుడు తాడేపల్లి నాగేశ్వరరావు మజ్జిగను వితరణగా ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అర్ ఎస్ కర్లపాటి వెంకటేశ్వర్లు (కొండ), రాయపూడి శ్రీకాంత్ చేతుల మీదుగా మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వాసవి కపుల్స్ ప్రెసిడెంట్ పెనుమూడి ఏం ఎన్ నారాయణ, సెక్రటరీ కొత్త రమేష్ కుమార్, భువనగిరి కరుణాకర్, వాసవి క్లబ్ నందనవనం సెక్రటరీ యాద రామకష్ణ పాల్గొన్నారు.

డ్వాక్రా మహిళలతో సమావేశం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని ఐదవ వార్డులో మెప్మా ఆధ్వర్యంలో డ్వాక్రా గ్రూపుల సంఘాల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐదవ వార్డు కౌన్సిలర్ వట్టెం మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, తన వార్డులోని రెండు డ్వాక్రా గ్రూపులకు ఆసరా పథకం కింద 19లక్షల 70 వేల రూపాయలు జమ అయ్యాయన్నారు. అలాగే జగనన్న విద్యా దీవెన, విద్యా వసతి, ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు కులాలు మతాలు పార్టీలు చూడకుండా అర్హులైన ప్రతి ఒక్కరికి అందిస్తున్నారన్నారు.

అందుబాటులో పచ్చిరొట్టి విత్తనాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ పరిటాల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో జగ్గయ్యపేట సహాయ వ్యవసాయ సంచాలకులు సిహెచ్ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభం అవుతుండగా ఆర్బికేల ద్వారా పచ్చిరొట్టి విత్తనాలు రైతులు అందుబాటులో ఉన్నాయన్నారు. అలాగే వరి విత్తనాలు కూడా రైతులకు ఇవ్వటం జరుగుతుందని కాబట్టి రైతులు ఈ అవకాశాన్ని సద్విని చేసుకోవాలన్నారు. ఖరీఫ్ సీజన్ కు అవసరమైన ఎరువులు రైతు భరోసా కేంద్రాల ద్వారా అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి వరలక్ష్మి, మండల వ్యవసాయ సలహా మండలి సభ్యులు చెరుకుపల్లి రాంబాబు, పి. రవి, రైతులు పాల్గొన్నారు.

చంద్రబాబు అభినందించారు :కేశవ్

ప్రజాశక్తి-తిరువూరు : ప్రజా సమస్యలను సామాజిక మాధ్యమాల్లో పంచుకుని చైతన్యం కల్పిస్తున్న ఐటీడీపీ ఆర్గనైజేషన్ పనితీరు బాగుందని టిడిపి అధినేత తనను అభినందించారని ఐ టిడిపి తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు బండి కేశవ్ తెలిపారు. ఐటిడిపి సదస్సు శుక్రవారం విజయవాడలో చంద్రబాబు నిర్వహించారని తెలిపారు. పార్టీ సభ్యత్వాన్ని, పార్టీ కార్యక్రమాలను వివరిస్తూ, ప్రభుత్వ అనుచరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానా లను సోషల్ మీడియాలో ఎండగడు తున్న వారిలో రాష్ట్రంలో గుర్తించిన 10 మందిలో చంద్రబాబు తనకు 8వ స్థానంలో గుర్తించి అభినందించినట్లు కేశవ్ తెలిపారు.

రివర్స్ టెండర్లతో రూ.కోట్లు దోచుకున్నారు : దేవినేని

ప్రజాశక్తి-మైలవరం : రివర్స్ టెండర్లల డ్రామాలో సీఎం జగన్ కోట్లు దోచుకున్నారని మాజీ మంత్రి తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర రావు ఆరోపించారు. స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ పోలవరం డ్యాంను బ్యారేజీ చేసి గోదావరిలో ముంచిన ఘనుడు జగనన్నారు. గోదావరి ప్రవాహాన్ని కట్టడి చేసే నిర్మాణం కుంగిపోయిందని దీనికి ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నించారు. డయాఫ్రం వాల్ దెబ్బతిన్నదని, పోలవరం దేశానికి గుండెకాయ లాంటిదని,అలాంటి ప్రాజెక్టును సీఎం నిర్వీర్యం చేస్తున్నారన్నారు. పోలవరం పాపాలన్నింటికీ సీఎం జగన్ నిర్ణయాలే కారణం అన్నారు. రాష్ట్రంలో రాక్షస పాలన నడుస్తుందని తాగునీరు లేక ప్రజలు పశువులు అల్లాడిపోతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గడపగడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి-గంపలగూడెం : మండలంలోని ఊటుకూరు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శుక్రవారం అటహాసంగా ప్రారంభమైంది. స్థానిక వైసిపి ముఖ్య నాయకులు పిఎసిఎస్ అధ్యక్షులు ఆలపాటి ఉమామహేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణ నిధి పాల్గొని గడపగడపకు తిరిగి లబ్ధిదారులకు వివిధ సంక్షేమ పథకాలకు మంజూరైన వివరాలకు చెందిన కరపత్రాలను అందజేశారు. మండుటెండలో సైతం తిరుగుతూ లబ్ధిదారులను చిరునవ్వుతో ఎమ్మెల్యే పలకరింపులు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి జోష్ తెచ్చాయి. ఇదిలా ఉంటే గ్రామ సర్పంచ్ బి రేణుక , ఎంపీటీసీలు గైర్ హాజరయ్యారు. అధికారులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వృద్ధాశ్రమ ట్రస్ట్ ప్రారంభం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణ సమీపంలోని కే అగ్రహారం గ్రామంలో ఏర్పాటు చేసిన మహంకాళి వెంకటేశ్వర్లు (సిద్ధాంతి), ఈశ్వరమ్మ వృద్ధాశ్రమ ట్రస్ట్ నూతన నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వద్ధాశ్రమ ట్రస్ట్ ను శుక్రవారం ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, మాజీ మున్సిపల్ చైర్మన్ సుబ్బారావుతో కలిసి ప్రారంభించారు. వృద్ధులతోపాటు అనాథలకు ఆశ్రయం కల్పించి ఉచిత వసతి, భోజన సౌకర్యాలను కల్పిస్తామని ట్రస్ట్ ప్రతినిధి మహంకాళి రామలింగే శ్వర రావు తెలిపారు. వద్ధాశ్రమం సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఆర్సి విద్యా సంస్థల సెక్రటరీ, కరస్పాండెంట్ పెనుగొండ వెంకట్ రాజీవ్, మహంకాళి రామలింగేశ్వర రావు, వీరవల్లి కిరణ్ కుమార్, పసుమర్తి తాండవ కష్ణ, పబ్బతి సత్యనారాయణ పాల్గొన్నారు.

అభివద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదు : ఎంఎల్ఎ

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : పట్టణంలోని చెరువు బజార్‌లోని ఊర చెరువు అభివద్ధి పనులలో భాగంగా 560 మీటర్ల పైగా ఏర్పాటు చేసిన గ్రిల్స్‌తో కూడిన ప్రహరీ గోడ నిర్మాణ పనులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉదయభాను శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ నియోజకవర్గ అభివద్ధిలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని అన్నారు. నేడు జగనన్న పాలనలో అభివద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. దానిలో భాగంగా జగ్గయ్యపేట నియోజక వర్గన్ని అన్ని విధాలుగా అభివద్ధి పథంలో ముందుకు తీసుకు వెళ్ళేందుకు అహర్నిశలు కషి చేస్తున్నట్లు తెలిపారు. మొదటగా 5 కోట్ల రూపాయల వ్యయంతో హైదరాబాదులోని ట్యాంకుబండ్ మాదిరిగా ఖమ్మంలోని లకారం పార్క్ వలె పట్టణంలోని చెరువును కేంద్రంగా సుందరీకరిసు_్తన్నామన్నారు. దానిలో భాగంగా చెరువు చుట్టూ వాకింగ్ ట్రాక్, గ్రీనరీ, బోటు షికారు, లైటింగ్ తదితర హంగులతో సుందరవనంగా తీర్చిదిద్దుతామని తెలిపారు. తద్వారా జిల్లాలో ప్రముఖ పర్యాటక కేంద్రంగా జగ్గయ్యపేటను సుందరీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు సాదుపాటి రాజు, తన్నీరు నాగేంద్ర, దువ్వల రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న పియంఆర్ యువసేన నాయకులు

ఘనంగా మాణిక్యరావు పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి-గుడివాడ : టిడిపి రాష్ట్ర నాయకుడు పిల్లి మాణిక్యరావు పుట్టిన రోజు వేడుకలను పిల్లి మాణిక్యరావు యువసేన నాయకుడు ఐనంపూడి సురేష్ అధ్వర్యంలో శనివారం వేడుకలు రాజేంద్రనగర్, రైలేపేట, సత్యనారయణపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ గతంలో ఎంఆర్‌పిఎస్‌కు బలమైన నాయకుడిగా ఉన్న పిల్లి మాణిక్యరావు నేడు టిడిపిలో రాష్ట్ర నాయకుడిగా అనేక సేవలను అందిస్తున్నారన్నారు. అయన మరీన్ని పదవులను చేప్పాటి ఉన్నత శిఖారాలు చేరుకోవలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి ఎస్సీసెల్ అధికార ప్రతినిధి మద్దాల ఇసాక్, నాయకులు కాటూరి శ్రీనివాసరావు, చాట్ల ప్రేమ్, డీకాల దలీప్, గడ్డం రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరాఫరా నిలిపివేత

ప్రజాశక్తి-పెదపారుపూడి : మండలంలో విద్యుత్ మరమ్మత్తులు చేస్తున్నందున శనివారం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేయనున్నట్లు గుడివాడ ఎగ్జి క్యూటివ్ ఇంజనీర్ టి. రామకష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు, ప్రజలు సహకరించాలని కోరారు.

12న రామాలయంలో విగ్రహా ప్రతిష్ట

ప్రజాశక్తి-గుడివాడ : గుడివాడ రూరల్ మండలం లోని శీపూడి శివారులోని కాశీపూడిలో ఈ నెల 11వ తేదిన హెూమం, 12వ తేదిన రామల యంలో రాముడు సీత, లక్ష్మణుడుల విగ్రహాలను ప్రతిష్టస్తునట్లు మాజీ బ్యాంక్ డైరెక్టర్, మాజీ సర్పంచ్ గంజా విజయకుమార్ వితరణతో ఏర్పాటు చేస్తునట్లు మాజీ సర్పంచ్ గుంజా నారాయణ శనివారం ఒక ప్రటనలో తెలిపారు. 11వ తేది ఆదివారం కాశీపూడిలోని రామాలయంలో హెూమం, 12వ తేదిన నూతనంగా ఏర్పాటు చేస్తున్న రాముడు,సీతా,లక్ష్మణుడు విగ్రహాల ప్రతిష్ట, సాయతం అన్నసమారధన నిర్వహిస్తున్నట్లు అయన తెలిపారు. ఈకార్యక్రమలను ప్రతి ఒక్కరు పాల్గొన్ని రాముల వారి అశీసులు పొందలని కోరారు.

నేరస్తుల ఆటలు సాగనివ్వబోం : ఎస్‌పి

ఎస్‌పి జాషువా

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : నిషేధిత మాదక ద్రవ్యాలు, గంజాయి విక్రయాలు, రవాణా వంటి వ్యవస్థీకత నేరాలకు అలవాటు పడిన నేరస్తుల ఆటలు ఇక సాగవని జిల్లా ఎస్పీ పి జాషువా శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. రౌడీషీటర్లు, అల్లరి మూకలు, నిషేధిత మాదకద్రవ్యాల విక్రేతలు, అలవాటు పడిన నేరస్తులపై పిడి (ప్రివెంటివ్ డిటెన్షన్) చట్టంతో జిల్లా పోలీసులు చెక్ పెడుతున్నారు. ప్రజారోగ్యాన్ని పాడు చేసి, ధనార్జనే ప్రధాన ధ్యేయంగా ప్రజా జీవితాలతో ఆడుకుంటూ వ్యాపారాలు చేస్తున్న వారిపై సస్పెక్ట్ షీట్లు, రౌడీషీట్లు ఓపెన్ చేస్తూ జిల్లా ఎస్పీ హడలెత్తిస్తున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కయ్యానికి కాలుదువ్వినా, సెటిల్మెంట్లకు దిగినా, నిషేధిత ఉత్పత్తులను విక్రయించినా, చట్ట వ్యతిరేకమైన నేరాలలో పాల్గొన్నా, నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించి ఆదేశాలను లెక్కచేయకున్నా ఖబడ్దార్ అంటూ హెచ్చరించారు. మచిలీపట్నం సబ్ డివిజనులోని ఇనకుదురు పోలీసుస్టేషన్ పరిధిలో డిసి షీట్ కలిగిన బలగం నాగరాజు అలియాస్ గుణ్ణం తన ప్రవర్తనలో మర్చుకోకపోగా, గంజాయిని విక్రయిస్తున్న నేరాలకు సంబంధించిన నివేదికను జిల్లా కలెక్టర్ అందించామన్నారు. దీంతో నేరాలు నిర్ధారణ అనంతరం నాగరాజుపై పిడి యాక్ట్ అమలు పరుస్తూ జిల్లా కలెక్టర్ పి రాజబాబు ఉత్తర్వులు జారీ చేశారని చెప్పారు. గంజాయిని విక్రయిస్తూ పట్టుబడి సబ్ జైల్ రిమైండులో ఉన్న నాగరాజును కలెక్టరు, కోర్టు ఉత్తర్వులతో రాజమండ్రి జైలుకు పంపామని తెలిపారు. సమాజం, ప్రజలకు హాని కలిగించే కార్యకలాపాల్లో పాల్గొన్నా, సహకరించినా చర్యలకు ఏమాత్రం వెనుకాడబోమని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ హెచ్చరికలు జారీ చేశారు.

రోడ్డు మధ్యలో ప్రమాదకరంగా గుంత

ప్రజాశక్తి - మచిలీపట్నంఅర్బన్ : స్థానిక గొడుగు పేటలోని ఎప్పుడూ రద్దీగా ఉండే ప్రధాన రోడ్డు పరిస్థితి దారుణంగా ఉంది. రోడ్డు మధ్యలో పైప్ లైన్ నిర్మాణం పనులు కొరకు 15 రోజుల క్రితం తవ్వేరు. ఆటు పైపు పనులు ఇటు రోడ్డు మరమ్మతులు పూర్తి చేయక అలాగే వదిలేయడంతో రోడ్డు, రోడ్డు మధ్యలో గుంత ఇబ్బందికరంగా మారింది. నిత్యం దారిలో వచ్చిపోయే ప్రయాణికులు, బాటసారులకు ఆటంకంగా మారింది. పలువురు రాత్రివేళల్లో ఈ గుంతలో పడి గాయాల పాలైనట్లు స్థానికులు చెబుతున్నారు. జన సంచారానికి ఇబ్బంది కలిగించే విధంగా ఇక్కడి పరిస్థితి ఉన్నా

కార్పొరేటర్, అధికారులు పట్టించుకోక పోవటం పలు విమర్శలకు తావిస్తుంది. నగర కమిషనర్ ప్రమాదకరంగా ఉన్న రోడ్డును పునర్నిర్మాణం కొరకు చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

గన్నవరం అభ్యర్థిగా పోటీ చేయడానికి అవకాశం ఇవ్వండి

ప్రజాశక్తి-గన్నవరం : రాబోయే 2024 అసెంబ్లీ ఎన్నికల్లో కష్ణాజిల్లా గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా పోటీ చేయడానికి తన అభ్యర్థనను పరిశీలించాలని గన్నవరం నియోజకవర్గం సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత ఆళ్ళ వెంకట గోపాలకష్ణరావు శుక్రవారం మంగళగిరిలోని జాతీయ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ని కలిసి స్వయంగా అభ్యర్ధన పత్రం అందజేసినట్లు విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు మాట్లాడుతూ 1983 లోనే విద్యార్థి దశలో తెలుగుదేశం పార్టీలో చేరిన తాను బాపులపాడు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షునిగా మూడుసార్లు అదేవిధంగా కష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధిగా,జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడిగా తెలుగుదేశం పార్టీ అభివద్ధికి తన వంతు కషి చేశానని, సాగునీటి సంఘాల వ్యవస్థలో డిస్ట్రిబ్యూటరీ కమిటీ చైర్మన్ గా, రాష్ట్ర అపెక్స్ కమిటీ సభ్యునిగా పనిచేసి నవ్యాంధ్రలోని 13 జిల్లాల్లో నీటి



యాజమాన్యంలో రైతుల భాగస్వామ్యం కోసం విశేషంగా కషి చేశానన్నారు. తెలుగుదేశం పార్టీలో వివిధ హెూదాలో గత 34 సంవత్సరాలుగా నీతి నిజాయితీగా పనిచేసి పార్టీ అభివద్ధికి కషి చేసిన తన సేవలను గుర్తించి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 2024 ఎన్నికల్లో పోటీ చేయడానికి అవకాశం కల్పించాలని నారా చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

టిడ్కో ఫ్లాట్ల పంపిణీ వాయిదా వేయడం సిగ్గుచేటు : రావి

ప్రజాశక్తి-గుడివాడ : చిటీపాటల మాదిరిగా టిడ్కో ఫ్లాట్ల ప్రారంభోత్సవాన్ని ఒకటోసారి, రెండోసారి, మూడోసారి అంటూ వాయిదాలు వేస్తున్న కొడాలి నాని ఎందుకు అఖరి నిమిషంలో వాయిదా వేశారో చెప్పాలని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ చంద్రబాబు కష్టం, వెంకయ్యానాయుడు సహకారంతో ఇంత పెద్ద ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసుకుందన్నారు. ఎంత కాలం పేద ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నావు కొడాలి నాని నీకు నిజంగా మాట మీద నిలబడి వ్యక్తి వైయితే వెంటనే రాజీనామ చేయాలన్నారు. వైసిపి ప్రభుత్వానికి టిడ్కో ఇల్ల లబ్ధిదారుల ఉసురు తగులుతుందన్నారు. నాలుగేళ్లుగా కళ్ళు కాయలు కాసెలా ఎదురుచూస్తున్న పేదలను ఇంత మోసం చేస్తారా అని ప్రశ్నించారు. నేనెంత చెబితే జగన్‌కు అంతే అంటూ సొల్లు కబుర్లు చెప్పే కొడాలి నాని

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే రావి

ఇప్పుడేం సమాధానం చెబుతాబున్నారు. టిడిపి హయాంలో 80శాతం పూర్తి చేసిన ఇల్లను ఇప్పటికీ ఇవ్వలేకపోతున్నారని ఎదేవా చేశారు. వైసీపీ నాయకుల మాటాలు నమ్మి అధికారులు మోసపోవద్దున్నారు. ప్రజలు ఇప్పటికైనా వాస్తవాలను గ్రహించలని, మరో 9నెలలు ఓపిక పడితే, సీఎం హెూదాలో చంద్రబాబు చేతుల మీదుగా ఫ్లాట్లను అప్పగిస్తామన్నారు. టిడిపి నాయకులు పొట్లూరి వెంకట కృష్ణారావు, పంద్రాజు సాంబయ్య, చింతల ప్రసాద్, జబీన్ పాల్గొన్నారు.

సియం పర్యాటన రద్దుకావడం నాని చేతకాని తనానికి నిదర్శనం

గుడివాడలో సీఎం పర్యటన రద్దు కావడం వైసిపి ప్రభుత్వం చేతకాని తనానికి నిదర్శనమాని జనసేన ఇన్‌చార్జి బూరగడ్డ శ్రీకాంత్ అన్నారు. శనివారం స్థానిక జనసేన కార్యలయంలో ఏర్పాటు చేసిన విలేకర్లు సమావేశంలో అయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటన వాయిదా పడటం గుడివాడ మాజీ మంత్రి, ఎమ్మెల్యే కొడాలి నాని అపజయానికి నాంది అన్నారు. పేద ప్రజలు ఎంతో ఆశగా ఎదురు చూస్తున్నా గహాల పట్టాలు అంద చేయకపోవడం బాధాకరమన్నారు. ఈ సమావేశంలో కొదమాల గంగాధర్, సుంకర వెంకట్, కోసూరి ఆంజనేయులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య

ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రేమలో ఉండి 25 ఏళ్లకే నిండు నూరేళ్ళ జీవితాన్ని అర్ధాంతరంగా ముగించుకున్నాడు ఓ యువకుడు. తల్లిదండ్రులకు కడసారి కోరిక తెర్చాల్సిన పుత్రుడు పుట్టెడు శోకాన్ని మిగిల్చి అనంత లోకాలకు వెళ్ళిపోయాడు. కోవిడ్ సమయంలో ఎఫ్ఎన్ఓగా బందరు ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అలుపెరగని సేవ చేసి అందరి ప్రేమాభిమానాలు పొందిన గుడివాడకు చెందిన పరంగి వరుణ్ కుమార్ (25) పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. హుటాహుటిన తరలించిన మచిలీపట్టణం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. వివరాలలోకి వెళితే వరుణ్ కుమార్ ఒక అమ్మాయిని ప్రేమించాడు. పెద్దలను ఒప్పించి పెళ్లి చేసుకోవాలి అనుకున్నాడు. అయితే తాను చేసిన ప్రయత్నాలు ఏమీ ఫలించలేదు. గురువారం ప్రేమించిన యువతికి మరో వ్యక్తితో వివాహం జరిగిపోయింది. దాన్ని వరుణ్ జీర్ణించుకాలేక పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. ప్రాణాపాయ స్థితిలో మచిలీపట్నం సర్వజన ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తనువు చాలించాడు. వరుణ్ మరణంతో కుటుంబంలో విషాదం నెలకొంది.

హోండా షైన్ బైక్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-గన్నవరం : హెూండా షైన్ 100 సిసితో అత్యధిక మైలేజీ పొందడానికి వీలు ఉంటుందని హెూండా ఏరియా సేల్స్ మేనేజర్ మంజునాథ్ పాటిల్ తెలిపారు. హెూండా షైన్ 100 సిసి నూతన బైకులను శుక్రవారం రాత్రి గన్నవరంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాటిల్ మాట్లాడుతూ హెూండా షైన్ అంటే..బెస్ట్ డిజైన్, పెట్రోలు అధికంగా వస్తుందని,ఆకర్షణియమైనా మోడళ్ళు మార్కెట్లోకి విడుదల చేసినట్లు చెప్పారు. పది సంవత్సరాల గ్యారెంటీ ఉంటుందని, బైక్ వినియోగదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. దీని విలువ ఆన్ రోడ్డు 90 వేల వరకు ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెూండా ఏరియా సర్వీస్ ఇంచార్జ్ హర్ష సన్, సంతోష్ హోండా షోరూమ్ అధినేత చందు, గ్రామ పెద్దలు గొంది నరేంద్ర, గూడవల్లి వెంకటకష్ణారావు, తదితరులు పాల్గొన్నారు. మొదటిగా బైక్ బుక్ చేసుకున్న వినియోగదారులకు కి అందజేశారు.

ఎంఎల్‌ఏ వెల్లంపల్లికి సన్మానం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : ఎన్టీఆర్ జిల్లా వైసీపీ అధ్యక్షుడు, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావుకు జగ్గయ్యపేటలో ఆత్మీయ సన్మానం నిర్వహించారు. శుక్రవారం పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు చౌడవరపు జగదీష్ షోరూమ్‌కి విచ్చేసిన ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావును శాలువాతో సత్కరించారు. చౌడవరపు సాయి, వెన్నా ప్రశాంత్, నూకల రామలింగం తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణా శిబిరం

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : కృష్ణాజిల్లా గ్రంధాలయ సంస్థ ఆధ్వర్యంలో జగ్గయ్యపేట గ్రేడ్ 1 శాఖా గ్రంధాలయం నందు 31వ రోజు శుక్ర వారం ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 12. గంటల వరకు వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరంంనిర్వహించారు. ముందుగా విద్యార్థులచే పుస్తక పఠనం చేయించారు. తదుపరి విద్యార్థులచే పొడుపు కథలు చెప్పించారు. తదుపరి ఆటలు ఆడించారు. ఈకార్యక్రమంలోకవి, ఉపాధ్యాయులు దోసపాటి నాగేశ్వరరావు, గ్రంథ పాలకురాలు శ్రీమతి ఆలేటి ప్రభ, గ్రంధాలయ సిబ్బంది రమేష్, మల్లిక పాల్గొన్నారు.

మైలవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా జాస్తి

ప్రజాశక్తి-మైలవరం : మైలవరం లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా జాస్తి వెంకటేశ్వరరావును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మైలవరం లయన్స్ క్లబ్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎస్వీఎస్ కళ్యాణమండపంలో శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా జాస్తి వెంకటేశ్వరరావును అధ్యక్షులుగా సెక్రటరీగా చలవాది గుప్తా హరీష్ కుమార్,ట్రెజరర్ గా తిమ్మిన దినేష్ బాబులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన లయన్ పూర్వపు గవర్నర్ ఎస్ వి ఎస్ నివతరావు మాట్లాడుతూ గతంలో మైలవరం లైన్స్ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేశామని నూతనంగా ఎన్నికైన వారు కూడా లైన్స్ క్లబ్ కు మంచి పేరు తీసుకురావాలన్నారు. సేవ చేయటం ద్వారానే మంచి గుర్తింపు వస్తుందన్నారు. జోన్ చైర్మన్ జగదీష్ క్యాబినెట్ మెంబర్లు సి హెచ్. బాలగోపాల్ రెడ్డి, పి.రాజారెడ్డి,మేడసాని కిషోర్,ఎడుకొండలు, కోట పుల్లారెడ్డి, జి.సాంబిరెడ్డి పాల్గొన్నారు.

నేడు పుచ్చలపల్లి సుందరయ్య స్మారక బస్సు షెల్టర్ ప్రారంభం

ప్రజాశక్తి - గంపలగూడెం : మండలంలోని కొత్తపల్లిలో పుచ్చలపల్లి సుందరయ్య స్మారక బస్టాండ్ ప్రారంభోత్సవ కార్యక్రమం గురువారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుందని, గంపలగూడెం మండలం సిపిఎం పార్టీ కార్యదర్శి గువ్వల సీతారామిరెడ్డి తెలిపారు. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఈ బస్ షెల్టర్ ప్రారంభోత్సవానికి మాజీ రాజ్యసభ సభ్యులు పి. మధు విచ్చేయుచున్నట్లు తెలిపారు. అతిథులుగా వి ఆర్ తులసి రావు, డివి కృష్ణ, ఎం నాగేంద్ర ప్రసాద్, పివి ఆంజనేయులు, ఎస్ నాగేశ్వర్ రెడ్డి, దివ్వెల వీరయ్య, బి జె సుందర్రావు, చెరుకు వీరారెడ్డి, బొమ్మ రెడ్డి శివరామ కష్టారెడ్డి, తదితరులు పాల్గొంన్నారు. ఈ కార్యక్రమానికి కార్యకర్తలు, అభిమానులు, శ్రేయోభిలాషులు, విరివిగా పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీతారామిరెడ్డి కోరారు.

యూట్యూబర్లకు నో ఎంట్రీ : ఎంపిపి

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం : జర్నలిజం ముసుగులో అసత్య ప్రచారాలకు చెక్ పెట్టాలని ఉద్దేశంతో పర్మిషన్ లేని యూట్యూ బర్లకు మండల పరిషత్ పరిధిలో కార్యక్రమంలో జరిగే ప్రభుత్వ కార్యక్రమాలకు ఇక నుండి అనుమతి నిరాకరిస్తున్నట్లు ఇబ్రహీంపట్నం ఎంపిపి పాలడుగు జ్యోత్స్న తమ కార్యాలయం బయట బహిరంగ నోటీసు శుక్రవారం అంటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సోషల్‌మీడియా వేదికగా అసత్య వివాదాస్పద కథనాలు ఇస్తున్న యూట్యూబ్ ఛానళ్ళ రిపోర్టర్లను అనుమతించేది లేదని స్పష్టం చేశారు. రాంగ్‌రూట్లో వెళ్తున్న జర్నలిజం వ్యవస్థలో మార్పు తీసుకురావడానికి తాము తొలి అడుగు వేసినట్లు దీనిని ఆదర్శంగా తీసుకుని మిగతావారు కూడా ముందుకు వెళ్ళాలని తద్వారా నిజమైన జర్నలిజం చేసే నిజాయితీపరులకు మరింత గౌరవం లభిస్తుందన్నారు. వాట్సప్ యూట్యూబ్లో చెలరేగిపోతూ అసలు జర్నలిజం చేస్తున్న వారికి మచ్చ తెస్తున్న వారిని అరికట్టేందుకే ఇ లాంటి నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు.

అమృత సరోవర్ ట్యాంకుల పరిశీలన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని రెడ్డిగూడెం మరియు రంగాపురం గ్రామాలలో అమృత సరోవర్ టాంక్ లను డిప్యూటీ కమిషనర్ జి జ్యోతి , జిల్లా నీటి యాజమాన్య సంస్థ (డిడబ్ల్యుఎంఏ) ప్రాజెక్ట్ డైరెక్టర్ జె సునీతతో కలిసి శుక్రవారం వెరిఫికేషన్ చేసినట్లు భాస్కరరావు తెలిపారు. రెండు చెరువుల కట్టలపై మామిడి మొక్కలు నాటినట్లు తెలిపారు. ఏపీడీ ఎన్ మున్ని, సిబ్బంది పాల్గొన్నారు.

జాతీయ ప్రతిజ్ఞ రూపశిల్పి

నేడు పైడిమర్రి వెంకటసుబ్బారావు జయంతి

పైడిమర్రి వెంకట సుబ్బారావు

రేపాక రఘునందన్

ప్రజాశక్తి- తిరువూరు : నిత్యం కోట్లాదిమంది విద్యార్థుల గొంతులలో ప్రతిధ్వనించే భారతదేశం నా మాతృభూమి భారతీయులందరూ నా సహోదరులు అంటూ జాతీయ ప్రతిజ్ఞను రచించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు గురించి చాలా మందికి 2011 వరకు తెలియదు. కొంతమంది రచయితలు, అభ్యుదయ వాదులు, స్వచ్ఛంద సంస్థల నిరంతర కృషి ఫలితంగా 2015-16 విద్యా సంవత్సరం నుంచి ఆయన పేరు రాష్ట్ర ప్రభుత్వ పాఠ్యపుస్తకాల్లో ప్రతిజ్ఞ వద్ద ముద్రించడం ప్రారం భమైంది. ప్రతిజ్ఞ అంటేనే పైడిమర్రి. మాతృభూమి, గురువులు, పౌరుల పట్ల మన కర్తవ్యం ఏమిటో ప్రతిజ్ఞ గుర్తు చేస్తుంది. దేశభక్తిని, నైతిక విలువలను పెంపొం దించేలా చేసిన ప్రతిజ్ఞ పాత్ర ఎవరూ మర్చిపోరు. ప్రతి విద్యార్థి నడవడికలో ప్రతిజ్ఞ భూమిక సదాస్మరణీయం. అలాంటి ప్రాముఖ్యత కలిగిన ప్రతిజ్ఞను భావితరాలకు సైతం వారసత్వ సంపదగా అందించిన పైడిమర్రి వెంకట సుబ్బారావు చిరస్మరణీయులు. మహనీయుల జీవితాలను నేటితరం అధ్యయనం చేసి ప్రతిజ్ఞ ఉద్దేశాలను అవగాహన చేసుకుంటే ప్రజాస్వామ్య విలువలను, భిన్నత్వంలోని ఏకత్వాన్ని కాపాడుకోవచ్చు.

రఘునందన్ కృషి ప్రశంసనీయం

పైడిమర్రి జీవితంలో చరిత్ర మరచిన సంఘ టనల్ని, సాహిత్యాన్ని వెలుగులోకి తీసుకురావడానికి తిరువూరు ప్రాంతానికి చెందిన రచయిత రేపాక రఘునందన్ చేసిన కృషి ప్రశంసనీయం. పైడిమర్రి జీవితంలోని అనేక విషయాలను పరిశోధించి ప్రతిజ్ఞ రూపకర్త పైడిమర్రి అనే పుస్తకాన్ని రచించి వెలుగు లోకి తీసుకొచ్చారు. వలే అభ్యుదయ రచయితల సంఘం ఆంధ్రప్రదేశ్ ప్రధాన కార్యదర్శి వల్లూరి శివప్రసాద్ విజయవాడలో విశాలాంధ్ర కార్యాలయంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అంతే కాకుండా ఆయన జీవిత చరిత్రను హిందీలో రచించి అటు ఉత్తరాది వారికి కూడా పైడిమర్రిని గురించి తెలియజేసిన రచయిత రఘునందన్.

పాఠ్యాంశంగా పైడిమర్రి జీవితం.

2020లో అప్పటి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్ తిరువూరు విచ్చేసిన సందర్భంగా రచయిత రాం ప్రదీప్ ఆయనను కలిసి 2020-21 విద్యా సంవత్సరంలో పాఠ్యపుస్తకాలు మారుతున్నందున పైడిమరి చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని, ఆయన జీవిత విశేషాలు తెలిపే పుస్తకాలను వినతిపత్రాన్ని మంత్రికి అందజేశారు. సానుకూలంగా స్పందించిన మంత్రి 2020-21 విద్యా సంవత్సరంలో ఆరో తరగతి తెలుగు పాఠ్య పుస్తకంలో మన మహనీయులు పేరిట పైడిమర్రి చరిత్రను పాఠ్యాంశంగా చేర్చారు. అంతకు ముందు అప్పటి విద్యాశాఖ కమిషనర్ వాడ్రేవు చిన వీరభద్రుడుని కలిసి పైడిమర్రి పుస్తకాన్ని వినతి పత్రాన్ని అందజేశారు.

తపాలా కవరు విడుదల

2022 అక్టోబర్ నెలలో ఆంధ్రప్రదేశ్ తంతితపాలాశాఖతో సంప్రదించి పైడిమర్రి పేరిట ఆయన ముఖచిత్రంతో భారతదేశంలోనే మొట్టమొదటి ప్రత్యేక తపాలా కవరును విడుదల చేయించడంలో రఘునందన్ కృషి ఎంతో ఉంది. ఇలా హిందీలోనూ తెలుగులోనూ రెండు పుస్తకాలు ఆయన ముఖచిత్రంతో ఓ కవరు ద్వారా పైడిమర్రి గురించి తెలుగు వారికే కాకుండా దేశవ్యాప్తంగా గుర్తింపు తీసుకురావడానికి నిరంతర కృషి చేస్తున్న వ్యక్తి రేపాక రఘునందన్. ప్రస్తుతం రఘునందన్ ఎన్టీఆర్ జిల్లా అభ్యుదయ రచయితల సంఘం కార్యదర్శిగాను, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగానూ వ్యవహరిస్తూ సాహితీ సేవ చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఆర్డీవో ఏ రవీంద్రరావు

బాల్య వివాహాలు చేస్తే కఠిన చర్యలు : ఆర్‌డిఒ

ప్రజాశక్తి-నందిగామ : బాల్య వివాహాలు ప్రోత్సహిస్తే సంబంధిత వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని నందిగామ ఆర్డీవో ఏ రవీంద్రరావు హెచ్చరించారు. నందిగామ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం నందు బాల్య వివాహాల నిషేధిత చట్టం - 2006 మరియు నిబంధనలపై నందిగామ డివిజన్ స్థాయి లో జరిగిన అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నందిగామ రెవిన్యూ డివిజన్ అధికారి ఏ రవీంద్ర రావు మాట్లాడుతూ నందిగామ డివిజన్ పరిధిలో ఎవరైనా బాల్య వివాహాలు దొరికితే వారిపై చర్యలు తప్పు అని అన్నారు. బాల్య వివాహాలు నిర్మూలనకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండి నిఘా పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎస్ఐ పండు దొర ,మండల విద్యాశాఖ అధికారి బాలాజీ , సిడిపిఓ రేణుక, డివిజన్ స్థాయి, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

సారా తయారీ విక్రయాలు మానండి

జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి రామకృష్ణ ప్రసాద్

ప్రజాశక్తి-మైలవరం : నాటు సారా తయారీ విక్రయాలు మాని జనజీవన స్రవంతిలో కలిసిన వారికి ప్రభుత్వం ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పిస్తుందని జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి కె.వి.రామకృష్ణ ప్రసాద్ అన్నారు. స్థానిక స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయంలో శుక్రవారం తిరువూరు, రెడ్డిగూడెం, మైలవరంలో గతంలో నాటు సారా కేసుల్లో ముద్దాయిలుగా ఉన్నవారికి ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేసి ఐదు కుటుంబాలకు ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పనకు వారి జీవనోపాధికి రుణాలు, కుట్టుమిషన్లు, వంట సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు 57 మందికి ప్రభుత్వం, దాతల సహకారంతో ఉపాధి కల్పించామన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని భావితరాలకు బంగారు బాట వేసుకోవాలన్నారు.జిల్లాను సారా రహిత జిల్లాగా రూపొందించేందుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మైలవరం స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు సి ఐ.గిరిజ ఎస్సై అనిల్ బాబు మైలవరం, రెడ్డిగూడెం వెలుగు ఏపీఎంలు ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

జలకళ ప్రారంభం

ప్రజాశక్తి-నందిగామ : తొలకరి ప్రారంభం కావడంతో నందిగామ మండలం అడవిరావులపాడు గ్రామంలో రైతుల పంట పొలాలకు సాగునీరు అందించడానికి ప్రభుత్వం చేపట్టిన జలకళ మిషన్ లో భాగంగా శుక్రవారం అడవిరావులపాడు గ్రామంలో బోరు పంపు నిర్మాణానికి గ్రామ సర్పంచి సూరా వెంకట నరసమ్మ , మండల పరిషత్తు ఉపాధ్యక్షులు ఆకుల హనుమంతరావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

కౌలు రైతు యాత్రను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-చందర్లపాడు : మండల కేంద్రమైన చందర్లపాడులో కౌలు రైతు సంఘం చందర్లపాడు మండల కమిటీ ఆధ్వర్యంలో కౌలురైతుల పాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కౌలు రైతు సంఘం నాయకులు చనుమోలు సైదులు మాట్లాడుతూ రాష్ట్రంలో 30 లక్షల కుటుంబాలకు పైగా ఉన్న కౌలు రైతులకు 2019 పంట సాగు దారుల చట్టం ప్రకారం గుర్తింపు కార్డు మంజూరుకు భూయజమాని సంతకం తప్పనిసరి అనే నిబంధనలతో ఇబ్బందులు పడుతున్న నేపథ్యంలో చట్టంలో మార్పులు చేసి కౌలు రైతుకు సులభంగా గుర్తింపు కార్డు మంజూరు చేయాలని అన్నారు. భూ యజమాని సంతకంతో పని లేకుండా గ్రామ సచివాలయం రైతు భరోసా కేంద్రాల సిబ్బంది సంయుక్తంగా గ్రామ సభలు నిర్వహించి అసలైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు, పంట ఋణాలు, భీమా, ఈ క్రాప్, రాయితీపై ఋణాలు, పంట అమ్ముకునేందుకు ఇబ్బందులు లేకుండా చూడాలని , ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం వాటిల్లితే పరిహారం సౌకర్యం కల్పించి కౌలు రైతుల ఆత్మహత్యలు నివారించాలని డిమాండ్ చేశారు. గ్రామ సభలు ఏర్పాటు చేసి భూ యజమాని కౌలు రైతులతో గ్రామ సభ నిర్వహించి అర్హులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఋణాలు ,భీమా సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం మండల కార్యదర్శి సందెపోగు లింగయ్య, షేక్ హుసేన్, షేక్ ఉద్దండు, బి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-వత్సవాయి : భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలుదారులందరికీ కార్డులు మంజూరు చేయాలని కౌలు రైతుల సంఘం నాయకులు పోలంపల్లి గ్రామంలో కౌలుదారులతో సంతకాలు చేసి సచివాలయంలో అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కౌలు రైతుల సంఘం నాయకులు తమ్మినేని రమేష్, కనకయ్యలు మాట్లాడుతూ భూజ యజమాని సంతకం ఉండాలి అనే నిబంధన వల్ల వలన కౌదారులకు కౌలు గుర్తింపు కార్డు రావడం లేదన్నారు. దానివల్ల బ్యాంకుల ద్వారా వడ్డీ లేని పంట రుణం కోల్పోతున్నారు. పంటల బీమా పరిహారం తీసుకోలేక నష్టపోతున్నారు. తాను పండించిన పంటలను ప్రభుత్వం మార్కెట్లో అమ్ముకొనుటకు కూడా వీలులేకుండా పోతుందన్నారు. కనుక ప్రభుత్వం కౌలుదారు చట్టంలో నుండి భూ యజమాని సంతకమును ఉండాలి అనే నిబంధనను తొలగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం నాయకులు తమ్మినేని రాంబాబు, కంచర్ల కొండయ్య, కాటేపల్లి వెంకటేశ్వరరావు, వంకాయలపాటి ఉపేంద్ర, కంచర్ల నాగరాజు తదితరులుపాల్గొన్నారు

చందర్లపాడులో...



వత్సవాయిలో...

భూ యజమాని సంతకాన్ని తొలగించాలి

ప్రజాశక్తి-బంటుమిల్లి

కౌలురైతుల కష్టాలు తీరాలంటే (పంటసాగుపత్రం) కౌలు చట్టాన్ని మార్చాలని ఎపి రైతుసంఘం కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి నాగేశ్వరరావు రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. బంటుమిల్లిలోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ యజమాని సంతకం అనే నిబంధనను ఖచ్చితంగా తొలగించాలనీ, గ్రామ సభల ద్వారా గుర్తింపుకార్డులు ఇవ్వాలనీ, ప్రతి కౌలు రైతుకు రైతుభరోసాను రూ.25వేలకు పెంచాలనీ, కుల బేధం లేకుండా భూమిలేని ఓసి కౌలు రైతులకు కూడా భరోసా ఇవ్వాలని డిమాండ్‌చేశారు. కేరళ తరహా రుణవిముకిత చటాటన్ని చేసి కౌలు, సన్న,చిన్నకారు రైతుల రుణాలను రద్దుచేయాలని కోరారు. దేవాలయ భూముల కౌలు రైతులందరికీ కార్డులు, రుణాలు ఇవ్వాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో రైతు సంఘం బంటుమిల్లి మండల కార్యదర్శి లంకదాసుల అజయ్ ఘోష్, సీనియర్ నాయకులు సుజ్ఞానం జనార్ధనరావు, సమ్మెట నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గౌరిశెట్టి నాగేశ్వరరావు

కరపత్రాలను ప్రదర్శిస్తున్న వాకా రామచంద్రరావు తదితరులు

కరపత్రాలు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి

గ్రామ సభల ద్వారానే కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని జిల్లా కౌలు రైతు సంఘం నాయకులు వాకా రామచంద్రరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని యార్లగడ్డలో కౌలు రైతుల పాదయాత్ర జయప్రదం చేయాలంటూ శుక్రవారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రామచంద్రరావు మాట్లాడుతూ భూ యజమానితో సంబంధం లేకుండా కౌలు రైతులకు కార్డులు మంజూరుచేయాలనీ, భూయజమాని సంతకం కావాలనే నిబంధనను తొలగించాలనీ, కౌలు రైతులకు పంట రుణాలు, భీమా, నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మురాల శ్రీరామ్, జంపని యేసు, దిండిగిలా రామారావు, బెజవాడ శ్రీనివాసరావు, జంపని రాజేష్, శంకరావు తదితరులు పాల్గొన్నారు.

భూ యజమాని సంతకాన్ని తొలగించాలి

ఎపి కౌలురైతుసంఘం కృష్ణాజిలాల అధ్యక్షులు కె.శివనాగేంద్రం

ప్రజాశక్తి-ఉయ్యూరు

భూ యజమాని సంతకం తొలగించి కోటిమంది కౌలు రైతుల జీవితాలను కాపాడాలని రాష్ట్రప్రభుత్వాన్ని ఎపి కౌలు రైతుసంఘం కృష్ణాజిల్లా అధ్యక్షులు కోసూరి శివనాగేంద్రం డిమాండ్‌చేశారు. ఉయ్యూరులోని సంఘ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కౌలు రైతు చట్టం (సిసిఆర్‌సి)ని సవరించాలనీ, కౌలు రైతుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎపి కౌలురైతుసంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రెండు జాతాలు ప్రారంభమయ్యాయన్నారు. ఈనెల ఐదో తేదీన అనకాపల్లి నుంచి, ఏడోతేదీన నెల్లూరు నుంచి జాతాలు ప్రారంభమయ్యాయన్నారు. శనివారం సాయంత్రం ఐదు గంటలకు తోట్లవల్లూరు మండల కేంద్రంలో పాదయాత్ర ప్రారంభ సభ జరుగుతుందన్నారు. 11న వలూలరు పాలెం నుంచి పాదయాత్ర కొనసాగుతుందన్నారు. 12న విజయవాడ నుంచి ప్రకాశం బ్యారేజీ మీదుగా మంగళగిరిలోని సిసిఎల్‌ఎ కార్యాలయం వరకూ పాదయాత్ర కొనసాగుతుందన్నారు. అక్కడ జరిగే రాయబారంలో వేలాదిగా కౌలు రైతులు పాల్గొనాలని విజ్ఞప్తిచేశారు.

మెగా విత్తనమేళాను సద్వినియోగం చేసుకోండి

ఘంటశాల కృషి విజ్ఞాన కేంద్రం పోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత

ప్రజాశక్తి-ఘంటసాల

ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని గుంటూరు వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆవరణంలో ఈ నెల 12న మెగా విత్తన మేళా నిర్వహిస్తున్నారని ఘంటశాల కృషి విజ్ఞాన కేంద్రం పోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ పి.శ్రీలత చెప్పారు. ఆమె ప్రజాశక్తికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. గుంటూరులో ఈ నెల 12న జరగనున్న మెగా మేళాలో వివిధ పంటలకు సంబంధించిన మేలైన విత్తనాలు ప్రదర్శించడంతో పాటు విక్రయాలు కూడా చేపట్టనున్నారని చెప్పారు.

వరిలో ఎంటియు 1061, 1224, 1262, 1293, 1318, 1156, 1075, 1271 వంటి మార్టేరు రకాలు, బిపిటి 5204, 2270, 2295, 2782, 2595, 2411, 2846, 2841 వంటి బాపట్ల రకాలు, చౌడును తట్టుకునే ఎంసిఎం 100, 125 వంటి మచిలీపట్నం రకాలు, నెల్లూరుకి చెందినా ఎన్ఎల్ ఆర్ 34449 రకాలు అమ్మకానికి లభిస్తాయన్నారు. మినుములో ఎల్‌బిజి 752, 787, 904, 932, 884, జిబిజి -1, టి బి జి 104, 129 పెసరలో, 460, 607, 574, తో పాటు ఐ పి ఎం 2-14 రకాలు, శనగలో ఎన్ బి జి 452, 810, 857, 119, 776, 49 రకాలు వేరు శనగలో కదిరి, లేపాక్షి, ధరణి, దీరజ్, నిత్య హరిత, నారాయణి, విశిష్ట, కదిరి-6, నువ్వులో వైఎల్ఎం-66, రాగిలో వకుళ, శ్రీ చైతన్య, వేగావతి, ఇంద్రావతి, రకాలు కొర్రలో ఎస్ఐఎ 3156, రేనాడు, మహానంది రకాలు, జొన్నలో ఎన్ టి జె 5 వంటి రకాలు లభ్యమవుతాయని డాక్టర్ పి.శ్రీలత తెలిపారు. కృష్ణాజిల్లాకు చెందిన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఎపిఆర్‌జెసిలో కొమ్మారెడ్డి విద్యార్థులకు సీట్లు

ప్రజాశక్తి-బంటుమిల్లి

ఇటీవల రాష్ట్రప్రభుత్వం నిర్వహించిన ఎపిఆర్‌జెసి-2023 పరీక్షల్లో బంటుమిల్లి మండలం కొమ్మారెడ్డి ఇంగ్లీషు మీడియం హైస్కూలుకు చెందిన విద్యార్థులకు పలు సీట్లు దక్కాయని డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్ ఒక ప్రకటనలో తెలిపారు. మే 20న పరీక్ష నిర్వహించగా, గురువారం ఫలితాలను విడుదల చేశారని తెలిపారు. ఎస్‌విడి కార్తీక్ 232, బి.షణ్ముక వెంకట్ 282, వి.కీర్తన 364, ఎం.బాలసుబ్రహ్మణ్యం 1067, వై.నాగవెంకటకార్తీక్ 1712 ర్యాంకు సాధించారని తెలిపారు. మరికొందరు 2000లోపు ర్యాంకులు సాధించిన వారు కూడా ఉన్నారని తెలిపారు. శౌంరి వెంకట దినేష్ కార్తీక్, మేకా సుబ్రహ్మణ్యం మొదటి కౌన్సిలింగ్‌లో సీట్లు పొందారని తెలిపారు. మిగతా విద్యార్థులు సెకండ్ కౌన్సిలింగ్‌లో సీట్లు పొందే అవకాశం ఉందని వివరించారు. ఎంపికైన విద్యార్థులను పాఠశాల డైరెక్టర్ కొమ్మారెడ్డి కిశోర్, ఉపాధ్యాయులు అభినందించారు. ఏటేటా తమ విద్యార్థులు వివిధ పోటీ పరీక్షల్లో మంచి ఫలితాలు సాధిస్తున్నారని కొమ్మారెడ్డి కిశోర్ తెలిపారు.

పథకాల లబ్ధికంటే..ఛార్జీల దోపిడియే ఎక్కువ : టిడిపి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

చంద్రబాబు సమర్ధతకు జగన్మోహన్ రెడ్డి ఆసమర్థతకు నిలువెత్తు నిదర్శనం రాష్ట్రంలోని విద్యుత్ రంగం అని పలువురు టిడిపి నేతలు విమర్శించారు. శుక్రవారం స్థానిక నియోజక వర్గ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో ఓ వైపు కరెంటు కోతలు, మరోవైపు బిల్లుల షాకులతో ప్రజలకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నారని ఎద్దేవాచేశారు. తమ కమీషన్ల కోసం ఒక యూనిట్ రూ.4.75 విద్యుత్ ఉత్పత్తి చేసే ప్రభుత్వ రంగంలోని విద్యుత్ ప్రాజెక్టులను నిర్వీర్యం చేసి, ప్రైవేటు రంగంలో యూనిట్ రూ.16 కొనుగోలు చేసి ఆ భారాన్ని జగన్ రెడ్డి వినియోగదారుని పై వేస్తున్నారన్నారు. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి ఏడుసార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి ప్రజలపై రూ.18093 కోట్లు భారం మోపారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో వాడుకున్న కరెంటుకు కూడా, ఇప్పుడు సర్దుబాటు ఛార్జీల పేరుతో వసూలు చేస్తున్నరన్నారు. జగన్ మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత తన అసమర్థత, కమీషన్లకు కక్కుర్తి తో విద్యుత్ రంగాన్ని భ్రష్టు పట్టించారన్నారు. సంక్షేమ పథకాల ద్వారా సీఎం జగన్మోహన్ రెడ్డి చేకూరుస్తున్న మేలు కంటే నాలుగేళ్లలో విద్యుత్ ఛార్జీల బాదుడుతో ప్రజల నుంచి దోచుకున్నదే ఎక్కువ అన్నారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు, జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గొర్రెపాటి గోపీచంద్, నగర కార్పొరేషన్ అధ్యక్షుడు ఎండి ఇలియాస్ పాషా, కృష్ణా ప్రచార కార్యదర్శి పి.వి ఫణి కుమార్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న టిడిపి నాయకులు



వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

జరిమానా విధింపు

కోడూరు : కోడూరు పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం కోడూరు ప్రధాన సెంటర్లో ఎస్ఐ వి.రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో కాగితాలు లేని వాహనాలకు చలానాలు విధించారు. మోటారు వాహనాలపై పెండింగ్ చలానాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్‌లో వాహనాలపై ఉన్న పెండింగ్ చలనాలు పరిశీలించి మీసేవ కేంద్రం ద్వారా వెంటనే చలానాలు కట్టించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎస్.ఐ ఆంజనేయులు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

శరవేగంగా పాఠశాల అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-పమిడిముక్కల

పమిడిముక్కల మండలం కృష్ణాపురం పంచాయతీ పరిధిలోని ముసలినాయకపాలెంలోని ప్రాథమిక పాఠశాలలో నాడు-నేడు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పాఠశాల భవనం శ్లాబ్ పనులను పామర్రు పంచాయతీరాజ్ డివిజనల్ అధికారి డి.శ్రీనివాసరావు, పమిడిముక్కల పంచాయతీరాజ్ ఎఇ షరాబంది రాజు పరిశీలించారు. కృష్ణాపురం ఎంపీటీసీ, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య కృషితో పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ పాఠశాలలకు నిధులు కేటాయించారు. ముసలినాయకపాలెంలోని పాఠశాల నూతన సొబగులను అద్దుకుంటోందని గంజాల సీతారామయ్య తెలిపారు. సిఎం వైఎస్ జగన్ నాడు-నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నారన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాప్రమాణాలు పెరిగేలా సిఎం జగన్ చర్యలు తీసుకుంటున్నారన్నారు. రాష్ట్రప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని తరగతుల ప్రజలకు ఎంతగానో మేలు చేకూరుస్తున్నాయన్నారు. పనులను ఎఇ శరాబందిరాజు, గంజాల సీతారామయ్య, శ్రీనివాసరావు తదితరులు పరిశీలించి సంతృప్తి వ్యక్తంచేశారు.

శ్లాబ్‌ను పరిశీలిస్తున్న అధికారులు, ప్రజాప్రతినిధులు

మొదటిపేజీ తరువాయి

శ్మశానవాటికలను పూర్తిగా అభివృద్ధి చేయాలి : సిపిఎం

జి.ఝాన్సీరాణి, పి.వెంకటరెడ్డి, బి.రాంబాబు, పి సాంబిరెడ్డి, ఎస్ కే నిజాముద్దీన్, యు శివలింగేశ్వరరావు, సిహెచ్.అరుణ, టి ప్రభుదాస్, టి శ్రీను సుందరామరాజు తదితరులు పాల్గొన్నారు.

విస్సన్నపేట: స్థానిక శ్మశాన వాటికను అన్ని వర్గాల ప్రజలకు అనుకూలంగా అభివృద్ధి చేయాలని కోరుతూ తహశీల్దార్, ఎండిఒలకు

సిపిఎం నాయకులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి నాగరాజు జ్ఞానరత్నం మాట్లాడుతూ విస్సన్నపేట బస్టాండ్ వెనుక భాగంలో ఉన్న శ్మశానవాటికను అభివృద్ధి చేయాలని, ఆక్రమణకు గురైన స్థలాన్ని సర్వే చేసి హద్దులు ఏర్పాటు చేయాలని కోరారు.

ఏలూరు ఆయకట్టుకు నీరు విడుదల చేయాలి

సీజన్‌కు అవసరమైన వరి విత్తనాలతోపాటు ఎరువులు, పురుగు మందులను రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు సకాలంలో సరాఫరా చేసేలా వ్యవసాయశాఖ చర్యలు చేపట్టాలని చైర్మన్ నాగిరెడ్డి సూచించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి బి రంగనాథ బాబు మాట్లాడుతూ విజయవాడ రూరల్ మండలంలో ఏటా ఖరీఫ్ సీజన్‌లో 12 వేల ఎకరాల ఆయకట్టులో వరి పంట సాగవుతోందన్నారు. ఇందుకోసం బిపిటి 5204, ఎంటియు 1061 రకాల విత్తనాలు 500 క్వింటాళ్లు రైతు భరోసా కేంద్రాల్లో అందుబాటులో ఉన్నాయన్నారు. రైతులకు కేజీకి రూ.5 చొప్పన రాయితీపై విత్తనాలను సరఫరా చేయనున్నట్లు తెలిపారు. అలాగే ఈ ఏడాది ఖరీఫ్ వ్యవసాయ ప్రణాళిక గురించి ఆయన వివరించారు. అనంతరం రైతులకు గుర్తింపు కార్డులు, కౌలు రైతుల కార్డులు, బ్యాంకుల నుంచి పంట రుణాల పంపిణీ తదితర అంశాలపై చర్చించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ ప్రసన్న లక్ష్మీ జీవాలకు వేసే టీకాల గురించి వివరించారు. ఈ సమావేశంలో విజయవాడ రూరల్ మండల జడ్‌పిటిసి సభ్యుడు కె సువర్ణరాజు, ఏఇఓలు సురేష్, విజయ్‌కుమార్, విఎఎలు పాల్గొన్నారు.

41వ డివిజన్ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: స్థానిక 41వ డివిజన్ సమస్యలను పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్‌కి పశ్చిమ టిడిపి మైనార్టీ నాయకులు ఎంఎస్. బేగ్ శుక్రవారం ఒక వినతిపత్రం అందజేశారు. భవానీపురం 41వ డివిజన్లో రంగున్ షాహెబ్ వీధి, కర్రకట్ట నార్త్ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు సైడ్ కాలువలు, డ్రైనేజి సమస్యతో ఇబ్బంది పడుతున్నారని డివిజన్ అధ్యక్షులు సయ్యద్ సుభాని, క్లస్టర్ ఇంచార్జ్ కరిముల్లా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ దష్టికి తీసుకొని వెళ్లగా దానిని విజయవాడ కమిషనర్‌కు ఎండార్స్ చేస్తూ లెటర్ ఇవ్వడం జరిగింది. దానిని కమిషనర్‌కు బేగ్ ద్వారా అందజేశారు. ఈ కార్యక్రమంలో సారిపల్లి రాధాకష్ణ, దనేకుల వెంకట సుబ్బారావు, బూర కనకారావు, రాళ్లపూడి మాధవ్, కొప్పుల గంగాధర్ రెడ్డి, సమద్ భాష, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

జగన్‌కు అరెస్టు భయం : బుద్దా

ప్రజాశక్తి-వన్‌టౌన్: ఎంపీ అవినాశ్ రెడ్డి బెయిల్ రద్దై, సీబీఐ ఎక్కడ అతన్ని కస్టడీలోకి తీసుకుంటుందోనన్న భయంతోనే సీఎం జగన్ గుడివాడ పర్యటన రద్దు చేసుకున్నాడని మాజీ ఎమ్మెల్సీ బుద్దా వెంకన్న విమర్శించారు. శుక్రవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బాబాయ్ హత్యలో జగన్ సూత్రధారి అయితే, అవినాశ్‌రెడ్డి పాత్రధారి అని ప్రజలకు స్పష్టంగా అర్థమైపోయిందన్నారు. గతంలో సీబీఐ వ్యవస్థపై దేశవ్యాప్తంగా ప్రజలకు ఎనలేని గౌరవమర్యాదలు ఉండేవి. కానీ వివేకా హత్యకేసు విచారణలో సీబీఐ అనుసరిస్తున్న తీరు చూశాక అదే ప్రజలు సీబీఐని ఛీకొడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి సాదరబోయిన ఏడుకొండలు, తెలుగుదేశం నాయకులు కొట్టేటి హనుమంతరావు, గణపా రాము, పత్తి నాగేశ్వరరావు, జోగేష్, ఈగల సాంబ, పేరం సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కెటి రోడ్డులో సిటీ బస్సులు పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్: విజయవాడ నగరంలో స్కూల్స్, కాలేజీలు పున :ప్రారంభం కానున్నాయని మిల్క్ ప్రాజెక్టు నుంచి చిట్టినగర్, కేటీ రోడ్డు, పంజా సెంటర్ మీదుగా సిటీ బస్సులను పునరుద్ధరించాలని సిపిఐ నగర కార్యదర్శి జి.కోటేశ్వరరావు విజ్ఞప్తి చేశారు. బస్సులను పునరుద్ధరించాలని కోరుతూ సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రయాణికుల ఇబ్బందులు గమనించి స్కూల్స్ కాలేజీలు ప్రారంభ సమయాన్ని దష్టిలో ఉంచుకొని దారి మళ్లించిన బస్సులను పూర్తయిన రోడ్డుకు ఒక వైపున గతంలో మాదిరిగానే మిల్క్ ప్రాజెక్టు నుండి చిట్టినగర్ కే.టీ. రోడ్, పంజా సెంటర్ మీదుగా బస్సులను పునరుద్ధరణ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యదర్శి వర్గ సభ్యులు తాడి పైడయ్య, కొట్టు రమణారావు, ఉప్పలపాటి శివప్రసాద్ రాజు, బోరా రామకష్ణ, పగిడి కత్తుల రాము పాల్గొన్నారు.

హమ్ సబ్ జగన్‌కే సాత్ విజయవంతం

ప్రజాశక్తి-భవానీపురం: వైసిపి రాష్ట్ర కమిటీ సూచనల మేరకు ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు అధ్యక్షులు షేక్ గౌస్ మొహిద్దిన్ శుక్రవారం పశ్చిమ నియోజకవర్గంలోని భవానిపురం హెచ్‌బి కాల లోని నూర్ ఏ ఇలాహి మసీదులో జుహర్ నమాజులో పాల్గొని, అనంతరం హర్ దిల్ మే వైఎస్ఆర్ హమ్ సబ్ జగన్‌కే సాత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గౌస్ మొహిద్దీన్ మాట్లాడుతూ ఈ నాలుగేళ్లలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాల ద్వారా ముస్లిం మైనారిటీల సంక్షేమానికి చేసిన కోట్లాది రూపాయల ఖర్చును గణాంకాలతో వివరించారు. ఈ కార్యక్రమంలో మసీదు పెద్దలు షేక్ జమీర్ సాబ్, షేక్ పీరాన్ సాబ్, ఎండి ఖుర్షీద్ సాహెబ్, బాషా, నాయకులు షేక్ బడేమియా, షేక్ ఇక్బాల్ తదితరులు పాల్గొన్నారు.

AUCTION NOTICE
IN THE HONOURABLE COURT OF THE XVI ADDITIONAL DISTRICT JUDGE ATNANDIGAMA, KRISHNA (NTR)DISTRICT, E.P.1428/2021 IN A.A.320/2013

Between:
M/s. SHRIRAM TRANSPORT FINANCE COMPANY LIMITED ... DHr
And:
SRINIVASA ENGINEERING CONSTRUCTIONS COMPANY, Rep by its Managing partner
Potluri.VishnuVardhana Rao and another ... JDr's

SALE OF IMMOVABLE PROPERTY
The General Public/ Interested bidders are hereby informed that in the above E.P. the below mentioned immovable properties belonging to Judgment Debtor herein are ordered for Sale in an open court auction, the said auction is to be held on **27-06-2023** in the premises of XVI Additional District Judge at Nandigama, Krishna (NTR) District at **10:30 Am**.

SCHEDULE OF THE PROPERTY
Schedules of Immovable Property belongs to 1st JDR Mr. Potluri.VishnuVardhana Rao acquired under sale deed dated 16-12-1998 executed by Mr. YerramreddyVenkateswara Rao under registered sale Deed No. 2314/1998 SRO kanchikacherla, Krishna (NTR) District.
Krishna (now NTR) District, kanchikacherla S.R.O, paritala Gram Panchyat and Village in Survey No.273/1A, an extent of Ac 0.78 cents of Dry land, being bounded by
East : Land of Mandala Nageswararao, Mutayya and others
South : Land of Namburi Venkayya
West : Land of Thota Nagalakshmi and others
North : Land of Mandala Mariyamma and others
DHR'S VALUE Rs.20,00,000/-
// BY ORDER OF THE COURT//
T.V.V.S.SARMA Advocate
Nandigama, Krishna District

ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది

నా పేరు యలవర్తి వరుణ్ మాది కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని స్వతంత్రపురం గ్రామం గత మే నెల 20వ తేదీ న స్వతంత్రపురం గ్రామం లోని మా ఇంటి వద్ద నుంచి నా ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ జిరాక్స్ నిమిత్తం కోడూరు తీసుకొని వస్తుండగా మార్గ మధ్యలో ఇంటర్మీడియట్ ఒరిజినల్ సర్టిఫికెట్ పోయినది దొరికిన వారు నా ఫోన్ నెంబర్ 9866202805 కు కాని లేదా స్థానిక పోలీస్ స్టేషన్లో కాని సమాచారం ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

ఇట్లు,
యలవర్తి వరుణ్,
కోడూరు మండలం.
9866202805

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT GUDIVADA
HMOP NO. 34/2023
Between
Orusu Ganesh .... Petitioner
And
Orusu Tirupathamma and other ....Respondents
Veturi Gopichand, S/o Not known, Hindu, Properties, R/o D.No. 16/114, Sruthi Nilayam, Slater peta, Gudivada.
పై నెంబరు HMOP 1వ మరియు 2వ రెస్పాండెంట్లపై పిటీషనరు దాఖలు చేసియున్నారు. 2వ రెస్పాండెంట్ యొక్క హాజరు నిమిత్తం ది. 20-6-2023వ తేదీకి వాయిదా వేసినారు. ఉదయం 10-30 గం.లకు పై తేదీన పై కోర్టువారి ఎదుట హాజరై ఏమైనా ఆక్షేపణలు వున్న యెడల స్వయంగా గానీ, వకీలుగారి ద్వారా గానీ తెలుపుకొన వలెను. లేని యెడల సదరు HMOP మీకు పరోక్షంగా తీర్మానించబడునని యిందుమూలముగా తెలియపరచడమైనది.
వాయిదాతేది: 20-6-2023
గుడివాడ
మండవ రాజేష్,
అడ్వకేట్, గుడివాడ.
సెల్ : 98490 65276

KONDAPALLI MUNICIPALITY
INVITATION FOR EXPRESSION OF INTEREST(EOI) TENDERS
Roc. NQ.13S7/Z023-E1 **Dated : 09-06-2023**
Kondapalli Municipality would like to calling **1st time** for Expression of Interest tender for qualify agencies for preparation Of Detailed Project Report for **"(1) Construction of Skill Development Center in SC Locality and (2) Construction of Skill Development Center in BC Locality"** under District Mineral Foundation Trust Grant (D.M.F,T Grant)
The last date for submission of EOI is 17-06-2023.
The Consultant with proven record and relevant expression may give Expression of Interest along with Financial offer in terms Of on the value estimate for the project together with proof of Registration Of Firm, Service Tax and Experience, so as to reach the under signed on or before 5.00 P.M on 17-6-2023.
The tenderer, who participates in the tenders should paid non refundable deposit of Rs.5,000/- and schedule cost Of Rs.500/- through two demand drafts/Chillan's separately in favour of Municipal Commissioner, Kondapalli. The two demand drafts/Chillan's must have enclosed with tender schedules while filling of tenders and Consultant should have a valid Services Tax Registration. IT Registration(TIN) and certificate of Council Of Architecture should be enclosed with tender.
The Municipal Commissioner , Kondapalli Municipality Kondapalli reserve all rights to cancel , Reject or postpone and to fix up any special conditions for the above work on administrative grounds.
For further details, contact the Assistant Engineer, Kondapalli during working hours or over Phone No. 7893453111.
Sd/- Ch.Venkateswarlu,
Commissioner,
Kondapalli Municipality.

IN THE HON'BLE COURT OF THE XI ADDL. CHIEF JUDGE-CUM-MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL, CITY CIVIL COURTS, AT HYDERABAD
M.V.O.P.NO. 745 OF 2021
Between:
Sri M. Narsimha @ Narsimha Rao & another
... Petitioners
AND
Sri M. Rama Narasimha Rao & 4 others
...Respondents
To
R5
Smt. M. Shirisha
W/o. Late Rama Narasimha Rao
Aged 50 years, Occ: Owner of vehicle
Maruthi Car (Ertiga)
Bearing No. AP 16 DN 5587,
R/o. H.No. 3-132, Kona Kanchi Village,
Penugandchiprolu Mandal, Krishna Dist.,
Andhra Pradesh - 521 178.
NOTICE
Take notice that the above claimants filed above OP for compensation against you. The case is posted to 10-07-2023 for your appearance. Hence appear before the above said Court on 10-07-2023 at 10.30 am or else the matter will be decided as per law.
(BY ORDER OF THE COURT)
C.S. Choudary, M.A., B.L.,
Advocate
H.No. 13-6-439/1/A/29, Balaji Nagar, Gudimalkapur, Hyderabad - 500 006, Telangana State.

మహారాజశ్రీ 8వ అదనపు జిల్లా కోర్టు, విజయవాడ
ఓ.యస్. 382/2018
బిట్వీన్ :
M/s 21st సెంచరి ప్రొడక్ట్స్,
రిప్ బై ఆడిట్ మేనేజర్ ... వాది
మరియు
వెల్లికాడు ఆనందరావు బాలాజీ వగైరాలు...ప్రతివాదులు
టు
డి3 : మెస్సర్స్ లక్ష్మీనరసింహ ఇండస్ట్రీస్, రిప్ బై ఆథరైజ్డ్ పర్సన్, డోర్ నెం.16-80-1, కెనాల్‌రోడ్డు, పెనుగొండ, పెనుగొండ మండలం, పశ్చిమగోదావరి జిల్లా - 534320
డి4 : మెస్సర్స్ సిరి డెవలపర్స్, రిప్ బై ఆథరైజ్డ్ పర్సన్, మెయిన్ రోడ్డు, కృష్ణలంక, విజయవాడ-13.
పై దావానందు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 15-6-2023న వాయిదా అయివున్నది. కావున మీరు సదరు తేదీన ఉదయం 10-30 గం.లకు స్వయంగా కానీ, లేదా మీ ప్లీడరుగారి ద్వారా కాని పై కోర్టువారి ఎదుట హాజరు కావలసినదిగా తెలియపర్చుటమైనది. అట్లు హాజరుకాని యెడల మీ పరోక్షముగా తీర్మానించబడును.
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
ది.8-6-2023
కోట రామకృష్ణ,
న్యాయవాది
డోర్ నెం.14-20-26, ఫస్ట్‌ఫ్లోర్,
గాంధీనగర్, విజయవాడ-3.
సెల్ : 9440331239

COURT NOTICE
IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE:: GUNTUR
O.S NO:156 /2021
Between:
Lanka Suneetha Devi, 2) Gayam Jayalakshmi both being rep.by their power attorney. Dabburi Satyanarayana...Plaintiff
And
Kornapati Vijaya Lakshmi ....Defendant
To.
Kornapati Vijaya Lakshmi, W/o.Late Hariharanadha Rao,R/o.Door No:14-12-4, tennetivari veedhi, Hanumanpeta,Gandhi nagaram,Vijayawada, Krishna Dist.
పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు వారి ద్వారా మరియు రిజిష్టరు పోస్టుల ద్వారా అనేక సార్లు దావా సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:16-06-2023 కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 16-06-2023
కోమటినేని శ్రీనివాసరావు,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు.

పురపాలక సంఘ కార్యాలయము, గుడివాడ
ఆర్.ఓ.సి. నెం. 2817/2020/ఎ1 **తేది : 06-06-2023**
బహిరంగ వేలం నోటీసు
గుడివాడ పురపాలక సంఘం పరిధిలో ఈ దిగువ తెలిపిన షాపులకు గెజిట్ నెం.1/KST/2022 తేది : 20-01-2022 నందలి నిబంధనల మేరకు ది.19-6-2023వ తేదీన సాయంత్రం 4.00 గం.ల నుండి గుడివాడ పురపాలక సంఘ కార్యాలయము నందు మున్సిపల్ కమీషనరు వారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగ వేలం నిర్వహించబడును.
వేలం పాటలో పాల్గొనువారు ఈ దిగువ తెలిపిన ధరావత్తు చెల్లించి ఆస్థి ధృవీకరణ పత్రము, ఎన్‌కంబ్రెన్సీ సర్టిఫికెట్స్, దస్తావేజులు ఒరిజినల్స్, దాఖలు చేయవలెను. పురపాలక సంఘమునకు ఏ విధమైన బకాయి వున్నవారు వేలంపాటలో పాల్గొనుటకు అర్హులు కారు. వేలంపాట సొమ్మునుకు అదనముగా ప్రభుత్వ నిబంధనలు అనుసరించి సర్వీసుటాక్స్ అదనముగా చెల్లించవలసి ఉన్నది. వేలం షరతులు మరియు ఇతర వివరములకు కార్యాలయం పనిచేయు సమయములో రెవెన్యూ విభాగం నందు తెలుసుకొనగలరని తెలియజేయడమైనది.
షాపుల వివరములు :-

వ.నెం.	షాపింగ్ కాంప్లెక్స్ పేరు	షాపు నెంబర్లు	రిజర్వేషన్	ధరావత్తు (రూ.)	సాల్వెన్సీ / ఎఫ్.డి.ఆర్.
1.	రత్న బిల్డింగ్స్	18	జనరల్	30,000/-	50,000/-
2.	ఎస్.వి.ఎస్. అండ్ బి.హెచ్.వి.	6, 9 మరియు11	జనరల్	30,000/-	1,00,000/-
3.	కె.యస్.ఎం.	1,7,8 మరియు 11	జనరల్	30,000/-	1,00,000/-
4.	ఎన్.వి.ఆర్.	1,5 మరియు 6	జనరల్ 6-ఎస్‌సి షాపు	30,000/-	50,000/-

ఏ కారణము తెలుపకయే వేలము పాటను వాయిదా వేయుటకు గాని లేదా తిరస్కరించుటకుగాని కమీషనరు వారికి అధికారము కలదు.
సం/-వి.మురళీకృష్ణ, కమీషనరు
గుడివాడ పురపాలక సంఘం.

సహకార సేవలను సామాన్య ప్రజలకు విస్తరిద్దాం

విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు

ప్రజాశక్తి-విజయవాడ

సహకార సేవలను సామాన్య ప్రజలకు జీవన విధానంగా విస్తరించాలని విశాఖపట్నం కో-ఆపరేటివ్ చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు సభ్యులకు పిలుపునిచ్చారు. విశాఖపట్నం కో-ఆపరేటివ్ బ్యాంక్ విజయవాడ బ్రాంచి సభ్యుల మహాసభ డైరెక్టర్

మాట్లాడుతున్న రాఘవేంద్రరావు

పొట్లూరి వెంకట రామారావు అధ్యక్షతన శుక్రవారం సాయి జ్యూయల్ కన్వెన్షన్ సెంటర్ హాలులో జరిగింది. ముఖ్యఅతిథిగా చైర్మన్ చలసాని రాఘవేంద్రరావు 2022-23 ఆర్థిక సంవత్సరంలో బ్యాంకులో రికార్డు స్థాయిలో 10259 నూతన సభ్యులు చేరారన్నారు. డిపాజిట్లు రూ.39.74 కోట్లుకు గాను, పెరుగుదల రూ.39.39 కోట్లు 1 శాతం పెరిగిందన్నారు. రుణాలు రూ.362.82 కోట్లు గాను, పెరుగుదల రూ.189 కోట్లుకు 6.69 శాతం పెరిగిందన్నారు. సహకార సంస్థలను ఆర్‌బిఐ విస్మరిస్తోందన్నారు. చట్టాలను మార్చేస్తూ పదవీ కాలాన్ని తగ్గిస్తున్నారన్నారు. రాజ్యాంగ విరుద్ధంగా చట్టాన్ని మార్చే మూర్ఖులు ప్రజాస్వామ్యంలో ఉన్నారన్నారు. సహకార బ్యాంకుల నివేదికలు ఈనెల 30లోగా అందచేయాలన్నారు. సభ్యుల అంగీకారం, ఆమోదం ఇంత తక్కువ సమయంలో ఎలా సాధ్యమని ప్రశ్నించారు. విజయవాడ బ్రాంచ్ సామాన్యుల బ్యాంకుగా 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.7వేల కోట్ల ఆర్థిక కార్యకలాపాల మైలురాయి దాటిందన్నారు. సంవత్సరాలు పైబడి కార్యకలాపాలు నిర్వహిస్తూ ఈ ఆర్థిక సంవత్సరానికి సభ్యుల సంఖ్య 1070కు సమకూర్చిన షేరు ధనం 34.07 వుందని తెలిపారు. సంస్థలోని పాలక వర్గం గత 30 సంవత్సరాలుగా ఏకగ్రీవంగా ఎన్నుకుంటున్నారన్నారు. సాధారణ ప్రజలకు, కష్టజీవులకు, చిన్ని వ్యాపారస్తులకు అండగా ఉంటూ వివిధ రకాల రుణాలు అందిస్తూ తమ బ్యాంకు తోడ్పాటునిస్తుందన్నారు. సీనియర్ సిటిజన్లకు, రిటైర్మెంట్ అయిన ఉద్యోగులకు, వారు చేసిన డిపాజిట్లకు అధిక వడ్డీనిస్తూ భరోసా కల్పిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ చిన్నం కోటేశ్వరరావు, జోనల్ మేనేజర్ సిహెచ్ విఆర్ సుబ్రహ్మణ్యం తమ సందేశాలనిచ్చారు. బ్రాంచ్ మేనేజర్ క్రొవ్విడి కొండబాబు వార్షిక సంవత్సర నివేదికను ప్రవేశపెట్టారు. డైరెక్టర్లుగా పరుచూరి ప్రభుజయంత్ అజయ్ కుమార్, షేక్ మెహబూబ్ అజాం, ఉప్పల నాగమల్లేశ్వరరావు, గరిమెళ్ళ నరసింహారావు కొనసాగుతుండగా, నార్ల మాలతిని తిరిగి డైరెక్టర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మహాసభలో ఖాతాదారులు, డిపాజిటర్లు, సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్య బలోపేతానికి చర్యలు

పామర్రు శాసనసభ్యులు కైలే అనిల్‌కుమార్

ప్రజాశక్తి-పమిడిముక్కల

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు తీసుకుంటోందని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్ అన్నారు. పమిడిముక్కల మండలంలోని అగినపర్రు గ్రామంలో శుక్రవారం జరిగిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా మాట్లాడారు. సిఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన నవరత్న పథకాలు అన్ని తరగతుల ప్రజలకు ఎంతగానో మేలు



మాట్లాడుతున్న కైలే అనిల్‌కుమార్

చేకూరుస్తాయన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుతున్నాయన్నారు. నవరత్నాలు-పేదలందరికీ ఇళ్లు పథకం ద్వారా వైఎస్సార్ జగనన్న కాలనీల్లో ఇళ్ల నిర్మాణాలు పెద్దఎత్తున జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి పమిడిముక్కల మండల అధ్యక్షులు యలమంచిలి గణేష్, అగినపర్రు గ్రామ సర్పంచ్ కోట మణిరాజ్, కోపరేటివ్ బ్యాంక్ అధ్యక్షులు అక్కినేని సతీష్, వైసిపి నాయకులు యేనుగు మస్తానరావు, పాతూరి చంద్రపాల్, గురజాల గ్రామ సర్పంచ్ జంపాల వెంకటేశ్వరావు, పమిడిముక్కల మండల పరిషత్ ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కార్యదర్శి ప్రసాద్, పంచాయతీరాజ్ ఎఇ శరాబందిరాజు, హౌసింగ్ ఎఇ ప్రసాద్, రామారావు, సుధాకర్, కుమారి, దేవరపల్లి చంద్రశేఖర్, బంద్రపల్లి శ్యామ్, చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

పామర్రు ఇఒపిఆర్‌డి నూజివీడు బదిలీ

ప్రజాశక్తి-పమిడిముక్కల

నూజివీడు మండల అభివద్ధి అధికారిగా వి ఏ విజయ్ కుమార్ బాధ్యతలు చేపట్టారు. పామర్రు ఎండివో కార్యాలయంలో ఈవో పిఆర్ డిగా విధులు నిర్వహించిన విజయ్ కుమార్ పై నూజివీడుకు ఎండిఓగా విచ్చేశారు. బాధ్యతలు చేపట్టిన ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల అభివద్ధి కోసం, ప్రభుత్వ

బాధ్యతలు స్వీకరిస్తున్న విజయ్‌కుమార్

పథకాలను లబ్దిదారులకు క్షేత్రస్థాయిలో అందేలా చూస్తామన్నారు. పల్లెలు పరిశుభ్రంగా, పచ్చదనంతో పరిడవిల్లేలా చేస్తామన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సమస్యలు ఏవైనా ఉంటే నేరుగా తనను సంప్రదించవచ్చునని సూచించారు. ఈ సందర్భంగా నూతన ఎండిఓ గా బాధ్యతలు చేపట్టిన విజయ్ కుమార్ ను కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి స్వాగతం పలికారు. కొద్దిసేపు నూజివీడు మండలంలో గల గ్రామాలలోని భౌగోళిక స్వరూపం, సమస్యల పట్ల చర్చించారు.

విద్యార్థులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

స్థానిక గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా శుక్రవారం విద్యార్థులకు వివిధ ఆటలు పోటీలు నిర్వహించినట్లు గ్రంథాలయ అధికారిని టి.వాణి తెలిపారు. విద్యార్థులతో కథలు చదివించడం, చెప్పించడంతో పఠన సామర్థ్యం బాగా పెరిగిందని వివరించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా ఈ కార్యక్రమాలలో పాల్గొన్నట్లు తెలిపారు. గెలుపొందిన విజేతలకు ఆదివారం బహుమతులు అందజేస్తామని తెలిపారు.

శివుడి విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం)

బాపులపాడు మండలం మడిచర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన శివాలయం ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం

పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ వంశీ

ఘనంగా జరిగింది. గన్నవరం శాసనసభ్యులు డాక్టర్ వల్లభనేని వంశీమోహన్, గ్రామ పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు.

11న క్రికెట్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

వెనిగండ్ల ఫౌండేషన్ అధినేత, తెలుగుదేశం పార్టీ నాయకులు వెనిగండ్ల రాము సహకారంతో మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. లాకు దిగువ కూరాడ గ్రామంలో ఈనెల 11న జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోటీల్లో మొదటి బహుమతి రూ.10 వేలు, రెండో బహుమతి రూ.5000 గెలుపొందిన వారికి అందజేస్తామని వివరించారు. మ్యాన్ ఆఫ్ ది సిరీస్, బెస్ట్ బ్యాట్ మాన్, బెస్ట్ కీపర్, ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌కి షీల్డ్ ఇస్తామని తెలిపారు.

గంజాయి విక్రయదారులపై పిడియాక్ట్ అమలు

ప్రజాశక్తి-విజయవాడ

గంజాయి అమ్ముతూ పరోక్షంగా నగరంలో శాంతి భద్రతలకు భంగం కలిగించడానికి కారణం అవుతున్న అలజిత్ సింగ్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని జొన్నలగడ్డ సారమ్మ ఎ.శారదతో శాంతి భద్రతల పరిరక్షణకు విఘాతం కలిగిస్తున్నందున ఆమెపై పి.డి.యాక్ట్ అమలు చేస్తునట్లు ఎన్.టి.ఆర్.జిల్లా నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా తెలిపారు. అజిత్ సింగ్ నగర్‌కు చెందిన జొన్నలగడ్డ సారమ్మ ఏ శారద (39.) పలుమార్లు అక్రమంగా గంజాయి అమ్ముతూ పట్టుబడి అరెస్ట్ అయ్యి జైలుకు వెళ్ళి బయటకు వచ్చినా కానీ నేర ప్రవృత్తిని మార్చుకోకపోవడంతో శాంతి భద్రతలకు విఘాతం కలుగ జేస్తున్నందున గత ఏప్రిల్ 21న ఎన్.టి.ఆర్.జిల్లా పోలీస్ కమీషనరేట్ పరిధి నుండి నగర బహిష్కరణ విధించామన్నారు. ఆ తర్వాత కూడా జొన్నలగడ్డ సారమ్మ ఏ.శారద తన ప్రవృత్తిని మార్చుకోకుండా గంజాయిని అక్రమంగా తరలిస్తూ విక్రయిస్తూ నగరంలోని ప్రజలను మత్తు పదార్థాలకు బానిసలుగా చేయడానికి ప్రయత్నిస్తోందన్నారు.

డయల్ యువర్ సిపికి 9 ఫిర్యాదులు

ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా శుక్రవారం ఉదయం 11 నుంచి 12 గంటల వరకు డయల్ యువర్ పోలీసు కమిషనర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కేటాయించిన 0866-2490613 నంబర్‌కు ప్రజలు తమ సమస్యలను నేరుగా పోలీస్ కమిషనర్‌కు తెలిపారు. ట్రాఫిక్, అసాంఘిక శక్తులు, కుటుంబ కలహాలు, ఆర్థికనేరాలు, స్థలం తగాదాల గురించి మొత్తం తొమ్మిది ఫోన్ కాల్స్ వచ్చాయి.

ఎకెటిపి స్కూల్‌లో పరిశీలన

ప్రజాశక్తి-విజయవాడ

స్థానిక సత్యనారాయణపురం 33వ డివిజన్లో సిపిఎం ఆధ్వర్యంలో ఎకెటిపి మునిసిపల్ హై స్కూల్, ప్రైమరీ స్కూల్‌ను సందర్శించి అక్కడ జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఈ నెల 12 నుండి స్కూల్సు పున: ప్రారంభమవుతున్నాయని అన్నారు. అయితే స్కూల్లో జరుగుతున్న క్లాస్ రూమ్స్ అసంపూర్తిగా ఉన్నాయని, ప్రైమరీ స్కూల్లో మరుగుదొడ్ల నిర్మాణం ఇంకా నెల రోజులు పడుతుందని తమ పరిశీలనలో వెల్లడయిందన్నారు. పిల్లలకు ఇబ్బంది లేకుండా వెంటనే క్లాస్ రూమ్స్ నిర్మాణాలను పూర్తి చేయాలని కోరారు. అంతేగాక మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని, ప్రభుత్వ అధికారులను డిమాండ్ చేశారు. హై స్కూల్లో ఆరుగురు టీచర్లను ప్రమోషన్ ద్వారా బయటికి పంపించడం వల్ల టీచర్ల కొరత ఏర్పడటంతో కొత్తగా అడ్మిషన్లు తీసుకోవటం లేదన్నారు. ప్రస్తుత టీచర్లు క్లాస్ రూమ్స్ లేకపోవడం వల్ల ఇబ్బదులు ఎదురవుతున్నాయని సిపిఎం బందానికి స్కూల్ ప్రిన్సిపాల్ చెప్పారు. ప్రభుత్వం వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని , టీచర్ల పోస్టులను భర్తీ చేయాలని సిపిఎం డివిజన్ కార్యదర్శి ఎం మురళీకష్ణ, డివిజన్ నాయకులు మోహనాచారి కోరారు.

ఎఎస్ఐ కుటుంబానికి రూ.లక్ష చెక్కు

ప్రజాశక్తి-విజయవాడ

ఎన్‌టిఆర్.జిల్లా పోలీస్ శాఖలో ఎఎస్ఐగా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో గాయపడి మరణించిన 1424 డి.ప్రభాకర్ కుటుంభానికి ఆర్థిక సహాయంగా అందించే అడిషనల్ కార్పస్ ఫండ్ నుండి లక్ష రూపాయల చెక్కును శుక్రవారం నగర పోలీస్ కమిషనర్ వారి కార్యాలయంలో నగర పోలీస్ కమీషనర్ కాంతి రాణా టాటా చేతులు మీదుగా ప్రభాకర్ భార్య కరుణ కుమారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నగర పోలీస్ కమిషనర్‌తో పాటు అడ్మిన్ డిసిపి. మోకా సత్తిబాబు, ఎఒ రంగారావు, పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

17 మందికి జైలు శిక్ష

ప్రజాశక్తి-విజయవాడ

మద్యం సేవించి వాహనాలు నడిపిన 17 మందికి జైలు శిక్ష, రూ.10 వేలు చొప్పున జరిమానాను విధిస్తూ న్యాయస్థానం శుక్రవారం తీర్పుచెప్పింది. 17 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిని మూడో ట్రాఫిక్ పోలీసు స్టేషన్ అధికారులు రైల్వే న్యాయస్థానంలో ప్రవేశపెట్టగా రైల్వే కోర్టు మేజిస్ట్రేట్ కె.సురేష్ బాబు జైలు, జరిమానా విధించారు. ఎడిసిపి ట్రాఫిక్ డి.ప్రసాద్, ఎసిపి -3 ట్రాఫిక్ జి.శ్రీనివాసరావు పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ డివి రమణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విద్యుత్ అదనపు ఛార్జీలు రద్దు చేయండి : సిపిఎం

ప్రజాశక్తి-విజయవాడ

విద్యుత్ అదనపు చార్జీల భారాన్ని రద్దు చేయకుంటే మరో బషీర్‌బాగ్ తరహా విద్యుత్ పోరాటానికి సిద్ధం కావాల్సి వస్తోందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ హెచ్చరించారు. విద్యుత్ అదనపు చార్జీల భారాన్ని రద్దు చేయాలని, స్మార్ట్ మీటర్లను పెట్టొద్దని సిపిఎం ఆధ్వర్యంలో కృష్ణలంక 21వ డివిజన్ మణిహోటల్ సెంటర్‌లో శుక్రవారం ధర్నా జరిగింది. విద్యుత్ భారాలను తగ్గించాలని విద్యుత్ బిల్లుల ప్రతులను దగ్ధం చేసి, పెద్ద ఎత్తున నిరసన తెలిపారు.ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ... విద్యుత్ భారాలు పెంచినందునే ప్రజాగ్రహానికి గురై ఆనాటి టిడిపి ప్రభుత్వం కూలిపోయిందని, అదే పరిస్థితి పునరావృతం కాకుండా ఉండాలంటే వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం తక్షణమే విద్యుత్ అదనపు ఛార్జీల భారం పడకుండా చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ భారాలు తగ్గేంత వరకు సిపిఎం పోరాడుతూనే ఉంటుందని, దీనికి ప్రజలు సంపూర్ణ మద్దతునిచ్చి పాల్గొనాలని కోరారు. ఒక వైపున తమది పేదల ప్రభుత్వం అంటూనే విద్యుత్ చార్జీల దగ్గర నుంచి వివిధ రూపాల్లో పేద, మధ్యతరగతి ప్రజలపై భారాలు మోపుతూ, కార్పొరేట్ వర్గానికి కేంద్రంలోని మోడీ, రాష్ట్రంలోని వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వాలు దోచిపెడుతున్నాయని తీవ్ర స్థాయిలో విమర్శించారు. గత టిడిపి పాలనా కాలంలో రూ. పది వేల కోట్లు విద్యుత్ చార్జీలు పెంచితే ఆనాటి ప్రతిపక్ష నేతగా ఉన్న ప్రస్తుత సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి బాధుడే బాధుడని విమర్శ చేశారని, కానీ ప్రస్తుతం ఈయన చేస్తుంది కూడా వీరబాధుడేనని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ తూర్పు సిటీ కమిటీ కార్యదర్శి పి కృష్ణ, నగర నాయకులు కోరాడ రమణ, తమ్మిన చంద్రశేఖర్, తాడిరమణ, కె శివాజి, లక్ష్మణకుమార్, ఆర్ అప్పలనాయుడు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సత్యబాబు

విద్యుత్ బిల్లుల భారం సరికాదు

ప్రజాశక్తి-వన్‌టౌన్: రాష్ట్రంలో జగన్ ప్రభుత్వం ప్రజలపై కరెంటు బిల్లులు భారాలు మోపి ఆందోళనకు గురిచేయటం బాధాకరం, అన్యాయమని సిపిఎం ఫ్లోర్‌లీడర్ బోయి సత్యబాబు తెలిపారు. శుక్రవారం 50వ డివిజన్ కార్పొరేటర్ బోయి సత్యబబు డివిజన్ పర్యటనలో భాగంగా కొంతమంది మహిళలు తమ కరెంటు బిల్లులను చూపించి ఎక్కువ బిల్లు రావటంతో ప్రభుత్వంపై మండిపడ్డారు. ఈ సందర్భంగా సత్యబాబు మాట్లాడుతూ విద్యుత్ చార్జీలు పెంచను అని మాట ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతి సంవత్సరం ప్రతి నెల ప్రజలపై విద్యుత్ భారాలను వేయడం అన్యాయమన్నారు. విద్యుత్ భారాల ప్రభావం అన్ని రకాల నిత్యావసర వస్తువులపై పడుతుందన్నారు. విద్యుత్ అదనపు ఛార్జీలు రద్దు చేయకుంటే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

21వ డివిజన్‌లో సిపిఎం నాయకుల నిరసన

యుబిఐ మెగా అవుట్ రీచ్

విజయవాడ: ఖాతాదారులకు మరింతగా చేరువయ్యేందుకు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యుబిఐ) మెగా అవుట్ రీచ్ కార్యక్రమాన్ని చేపట్టింది. విజయవాడ రీజియన్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జనరల్ మేనేజర్ వికాస్‌కుమార్ మాట్లాడుతూ డిజిటల్ సేవలను మెరుగుపరుస్తున్నామని, ఖాతాదారుల అవసరాలకు అనుగుణంగా ప్రస్తుత పథకాలను మార్పులు చేస్తున్నామని తెలిపారు. విద్యారుణాలు అందించడంలో యుబిఐ ముందజలో ఉందని విజయవాడ జోనల్ మేనేజర్ సవనీత్‌కుమార్ చెప్పారు. ప్రతిభగల విద్యార్థులకు అతి తక్కువ వడ్డీ రేట్లతో సులభతర షరతులతో రూ.40 లక్షల వరకు రుణాలను అందిస్తున్నామన్నారు. ఎంఎస్ఎమ్ఇ రుణాలు అతి తక్కువ వ్యవధిలో మంజూరు చేస్తున్నట్లు విజయవాడ రీజనల్ మేనేజర్ మువ్వల శ్రీధర్ చెప్పారు. అనంతరం సుమారు రూ.8 కోట్ల విలువైన ఎంఎస్ఎమ్ఇ, గృహ-విద్య రుణాలకు సంబంధించిన మంజూరు పత్రాలను ఖాతాదారులకు అందించారు. ఈ కార్యక్రమంలో ఎజిఎంలు ఎఎస్ఎస్ మూర్తి, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్య ఉత్పత్తుల దుకాణాలకు శంకుస్థాపన

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: మత్స్యకారుల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఫిష్ ఆంధ్ర పథకంలో భాగంగా మత్స్య ఉత్పత్తుల విక్రయ దుకాణాల నిర్మాణాలకు ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫెర్రీలో మత్స్యకారుల కోసం 45 దుకాణాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లండించారు. సబ్సిడీతో పాటు రుణ సదుపాయాలు కల్పించి కొంత లబ్దిదారుని వాటాతో ఇక్కడ దుకాణాలు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఇంకా అర్హులైన వారు ఎవరైనా ఉంటే వారికి కూడా అర్హతలను బట్టి దుకాణాలను కేటాయిస్తామన్నారు. రెండు నెలల వ్యవధిలో దుకాణ నిర్మాణాలు పూర్తి చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

ప్రతిభ ఇనిస్టిట్యూట్‌కు రాష్ట్రస్థాయిలో ర్యాంకులు

ప్రజాశక్తి-ఇబ్రహీంపట్నం: ఎపిఆర్‌జెసి ప్రవేశపరీక్ష ఫలితాల్లో ఇబ్రహీంపట్నం ప్రతిభ ఇనిస్టిట్యూట్‌లో శిక్షణ పొందిన విద్యార్థులు రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారని ప్రతిభ ఇనిస్టిట్యూట్ డైరెక్టర్ వంకా హరిబాబు ఒక ప్రకటనలో తెలియజేశారు. వంకా హాసిని 207వ ర్యాంక్, బి.సాకెత్ 245వ ర్యాంకు సాధించారని తెలిపారు. విద్యార్థులను కరస్పాండెంట్ కవిత, ఉపాధ్యాయులు అభినందించారు.

విద్యార్థులకు బస్‌పాస్‌లు జారీ

ప్రజాశక్తి-విజయవాడ: కళాశాలల విద్యార్థులకు ఈ నెల 7 నుంచి, పదో తరగతిలోపు విద్యార్థులకు 12 నుంచి ఆర్‌టిసి బస్ పాస్‌లు ఇస్తున్నట్లు ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌చార్జి ప్రజారవాణా అధికారి ఎ.జాన్‌సుధాకర్ తెలిపారు. విజయవాడలో విద్యార్థులు పిఎన్ బిఎస్ బస్‌పాస్ కౌంటర్లలో పాస్‌లు పొందాలన్నారు. ఆటోనగర్, కంకిపాడు, ఇబ్రహీంపట్నంలో బస్‌పాస్‌లు రెన్యువల్ మాత్రమే చేయబడతాయన్నారు. ఎన్‌టిఆర్ జిల్లాలో తిరువూరు, జగ్గయ్యపేట బస్‌స్టేషన్లలో నూతన బస్‌పాస్‌లు ఇవ్వబడతాయన్నారు. బస్‌పాస్‌లను ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు, ఆదివారం మధ్యాహ్నం 2 గంటల వరకు ఇవ్వనున్నట్లు తెలిపారు.

క్రీడలతో ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అడిషనల్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ వెంకట రత్నం అన్నారు.. విజయవాడ ఆంధ్ర లయోలా కాలేజీలో ఐదవ రాష్ట్రస్థాయి జూనియర్ బాల బాలికల బాక్సింగ్ పోటీలను ఆంధ్రప్రదేశ్ ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్.కె.పురుషోత్తంతో కలిసి ఆమె శుక్రవారం ప్రారంభించారు. ఏడీసీపీ వెంకటరత్నం మాట్లాడుతూ విజయవాడలో రాష్ట్ర స్థాయి పోటీలు నిర్వహించటంసంతోషంగా ఉందన్నారు. క్రీడాకారులుగా రాణించాలంటే ఎంతో కష్టపడాల్సి ఉంటుందన్నారు. కోచ్ లు, అసోసియేషన్ ప్రతినిధుల సూచనలు, సలహాలు పాటిస్తూ జాతీయ అంతర్జాతీయ క్రీడావేదికలపై రాణించి జిల్లా రాష్ట్ర ఖ్యాతిని ఇనుమడంపజేయాలని సూచించారు. క్రీడాకారులుగా రాణిస్తే భవిష్యత్తు బంగారమయం అవుతుందని అన్నారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులను ఆమె ఆదేశించారు. ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆర్. కె.పురుషోత్తం మాట్లాడుతూ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలతో విజయవాడలో పండగ వాతావరణం నెలకొంది అన్నారు. 20 ఏళ్ల తర్వాత జరుగుతున్న ఈ పోటీలను అత్యంత ప్రతిష్టాత్మంగా నిర్వహించేందుకు నిర్వాహకులు చేసిన ఏర్పాట్లను ఆయన ప్రశంసించారు. రాష్ట్రస్థాయి పోటీల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ క్రీడా వేదికలపై సత్తా చాటాలని క్రీడాకారులకు సూచించారు. ఎన్టీఆర్ జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ కార్యదర్శి వైవిఎస్ ఉమామహేశ్వర రావు మాట్లాడుతూ విజయవాడలో ఈ పోటీలను ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్నామన్నారు. మూడు రోజులు పాటు అత్యంత పారదర్శకంగా ఈ పోటీలు జరుగుతాయన్నారు. ఈ పోటీలు నిర్వహించేందుకు సహకరించిన ఆంధ్ర లయోలా కాలేజీ ప్రిన్సిపాల్ రెవరెండ్ ఫాదర్ ఎస్ జె కిషోర్. బాక్సింగ్ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి లక్ష్మణ్ దేవ్ కు కతజ్ఞతలు తెలిపారు. ఈ పోటీల్లో విజేతలకు ట్రోఫీలు సర్టిఫికెట్లు బహుమతులు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రెజ్లింగ్ అసోసియేషన్ కార్యదర్శి వి.వి. రమణ, ఏపీ ఒలంపిక్ అసోసియేషన్ సీఈవో శశికాంత్, లయోలా కాలేజీ పిడి జెవి నాగేంద్రప్రసాద్ పాల్గొన్నారు.

ఇళ్లు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ: స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జి) రుణ సదుపాయం ద్వారా ఫేజ్-1 హౌసింగ్ నిర్మాణానికి లబ్దిదారుడి వాటా సొమ్ము నూరు శాతం పూర్తయ్యేలా గ్రూపుల సభ్యుల చర్యలు తీసుకోవాలని నగరపాలక సంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ కె.శకుంతల కోరారు. తుమ్మలపల్లి కళాక్షేత్రంలో నగరంలోని మూడు సర్కిల్స్ పరిధిలో ఉన్న సిడిఒలు, సోషల్ వర్కర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు ఆర్‌సిలకు ఫేస్-1 గృహ నిర్మాణ స్కీమ్ పూర్తి చేసే అంశంపై శుక్రవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా శకుంతల మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న గృహ నిర్మాణ పథకం పూర్తి అయ్యేందుకు సిడిఒలు, సోషల్ వర్కర్లు, కమ్యూనిటీ ఆర్గనైజర్లు సమిష్టిగా పని చేసి, సంబంధిత లబ్దిదారుల వాటా సొమ్మును పూర్తి స్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో జోనల్ కమిషనర్ 1, 2 యు సృజన, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో

తక్కువ ఫీజులతో కార్పొరేట్ స్థాయి విద్య

ప్రజాశక్తి-కంచికచర్ల

అనుభవంతో పాటు అంకితభావం కలిగిన ఉపాధ్యాయులతో తక్కువ ఫీజులతో ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో కార్పొరేట్ స్థాయి విద్యనందిస్తున్నట్లు హైస్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కుర్రా కిరణ్‌కుమార్, డైరెక్టర్ కుర్రా హరీషా తెలిపారు. సువిశాలమైన అధునాతన బిల్డింగ్ లో గ్రామీణ వాతావరణంలో విద్యార్థులకు కార్పొరేట్ విద్యనందించటంలో ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌కే సాధ్యమన్నారు. నర్సరీ నుండి పదో తరగతి వరకు ఇంగ్లీష్ మీడియంలో విద్యార్థులకు అర్థమయ్యేలా.విద్యా బోధన చేస్తున్నట్లు తెలిపారు. ప్రాథమిక విద్య దశ నుండే విద్యార్థులకు ఐఐటి ఫౌండేషన్ మరియు హిందీ శిక్షణ తరగతులు నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠ్య ప్రణాళిక అనుసంధానమైన డిజిటల్ క్లాసులు నిర్వహిస్తూ, వర్క్ షీట్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. స్పోకెన్ ఇంగ్లీష్‌లో ప్రత్యేక శిక్షణ ఇవ్వటంతో పాటు, ఇంగ్లీష్ భాష సులభమైన రీతిలో బోధించి, ఇంగ్లీష్ భాష పట్ల విద్యార్థుల్లో మక్కువ పెంచే రీతిలో విద్యాబోధన జరుగుతుందన్నారు. అధునాతన పరికరాలతో సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక స్టడీ అవర్స్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చదువు తో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థుల్లో వ్యక్తిత్వ వికాసం ద్వారా వారిలో స్టేజి ఫియర్ లేకుండా ప్రోత్సహిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతీయ, అంతర్జాతీయ దినోత్సవాల రోజున వాటి ప్రాముఖ్యతను వివరిస్తూ, కాంపిటేషన్ పోటీలు నిర్వహిస్తూ, ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. కంచికచర్ల పరిసర గ్రామాల విద్యార్థులకు బస్ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. 2022-23 విద్యా సంవత్సరంలో పదో తరగతి పరీక్షల్లో ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో చదివిన పర్వతబోయిన నాగరాజు 564 మార్కులతో ప్రథమ స్థానం సాధించాడన్నారు. షేక్ పర్జానా 562, షేక్ ఆసియా దోషిని 561 మార్కులు సాధించారన్నారు. 2023-24 విద్యా సంవత్సరానికి అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.